www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

సంపుటి : 17 సంచిక : 189 కర్నూలు,తిరుపతి,కడప,అనంతపురం,హైదరాబాద్ శుక్రవారం, ఫిబ్రవరి,20, 2026 Friday, February,20, 2026 పేజీలు : 8 వెల : రూ. 2/-

## దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడికి 'యావజ్జీవ శిక్ష'..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:**దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ కు అక్కడి న్యాయస్థానం ఊహించని షాక్ ఇచ్చింది. 2024 డిసెంబరులో చట్టవిరుద్ధంగా మార్షల్ లా (సైనిక పాలన) విధించేందుకు ప్రయత్నించిన కేసులో ఆయనను దోషిగా తేలుస్తూ, యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ సియోల్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ కోర్టు గురువారం చారిత్రాత్మక తీర్పు వెలువరించింది.

పార్లమెంట్ సముదాయంలోకి దళాలను పంపి, నేషనల్ అసెంబ్లీని స్తంభింపజేయాలని చూడటం రాజ్యాంగ విరుద్ధమైన 'తిరుగుబాటు' కిందకే వస్తుందని కోర్టు తీర్పులో స్పష్టం చేసింది. ప్రత్యేక ప్రాసిక్యూటర్లు యూన్‌కు 'మరణశిక్ష' విధించాలని కోరినప్పటికీ, న్యాయస్థానం యావజ్జీవ శిక్షను ఖరారు చేసింది. అధికారాన్ని సుదీర్ఘకాలం తన గుప్పిట్లో ఉంచుకోవాలనే ఉద్దేశంతోనే, ఎలాంటి అత్యవసర పరిస్థితి లేకపోయినా యూన్ సైనిక పాలన విధించారని ప్రాసిక్యూషన్ వాదించింది. 2024 డిసెంబర్ 3న అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ఆకస్మికంగా దేశంలో మార్షల్ లా విధిస్తున్నట్లు ప్రకటించారు.



బిల్ గేట్స్‌కు ఎప్‌స్టీన్ ఫైల్స్ సెగ..

## ఢిల్లీ సదస్సులో ప్రసంగం రద్దు!

- ఢిల్లీ ఏఐ సదస్సులో తన కీలక ప్రసంగాన్ని రద్దు చేసుకున్న బిల్ గేట్స్
- ఎప్స్టీన్ ఫైల్స్ వివాదమే ఇందుకు ప్రధాన కారణం?
- సదస్సు లక్ష్యం దెబ్బతినకూడదనే ఈ నిర్ణయమని గేట్స్ ఫౌండేషన్ వెల్లడి

ఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న 'ఎప్‌స్టీన్ ఫైల్స్'వివాదం మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌ను వెంటాడుతోంది. ఈ వివాదం కారణంగా, ఢిల్లీలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో ఆయన ఇవ్వాల్సిన కీలక ప్రసంగాన్ని చివరి నిమిషంలో రద్దు చేసుకున్నారు. ఈ మేరకు గేట్స్ ఫౌండేషన్ గురువారం ఉదయం అధికారికంగా ప్రకటించింది.



ఉచిత పథకాలపై మరోమారు

## సుప్రీం సీరియస్

- ప్రజల సొమ్మును దుబారా చేయడంపై ఆగ్రహం
- పేదలకు విద్య తదితర కనీస అవసరాలు కల్పించాల్సిందే
- చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 :దేశంలో రాజకీయ పార్టీలు అందిస్తున్న ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు మరోసారి తీవ్రస్థాయి లో స్పందించింది. తమిళనాడు విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఉచిత పథకాల వల్ల దేశ ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుందని కోర్టు హెచ్చరించింది. తమిళనాడులో ఉచిత విద్యుత్ సరఫరా, ఆర్థిక స్థితిగతులపై విచారణ చేపట్టిన కోర్టు, విద్యుత్ పంపిణీ సంస్థకు నిధులు ఎక్కడి నుండి వస్తున్నాయో వివరించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది.



కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయం కోసం

## రూ. 139 కోట్లు

రూసా కింద రూ.55 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశాం

అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి లోకేశ్


అమరావతి,ఫిబ్రవరి 19: కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయం కోసం రూ.139 కోట్ల నిధులు మంజూరు చేశామని... దాంట్లో రూసా కింద రూ.55 కోట్లు ఖర్చు చేశామని మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఏ కార్యక్రమం చేసినా క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ తీసుకుంటున్నామని తెలిపారు. ఏపీ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాలు ఆరో రోజు ప్రారంభమయ్యాయి. ప్రశ్నోత్తరాలతో సభను మొదలుపెట్టారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు. కర్నూలు క్లస్టర్ విశ్వవిద్యాలయానికి సంబంధించి ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేశ్ సమాధానమిచ్చారు. కర్నూలు పార్లమెంట్ చుట్టు పక్కల ఎక్కవ పెట్టుబడులు వస్తున్నాయన్నారు. క్లస్టర్ యూనివర్సిటీల్లో ఫోకస్ స్జబెక్టులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. అందుకే స్పెషలైజేషన్‌ల పైనా శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. బ్యాలెన్స్ పనులు వచ్చే అకాడమిక్ ఇయర్‌లో పెండింగ్ నిధులు మంజూరు చేస్తామని మంత్రి లోకేశ్ సభలో పేర్కొన్నారు.సమగ్ర శిక్షా అభియాన్ కింద పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగుల వేతనాలను 50 శాతం పెంచే ఉద్దేశం ఉందా అని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు ప్రశ్నించారు. వీరంతా చాలా తక్కువ జీతాలతో పనిచేస్తు న్నారని తెలిపారు. వారి జీతభత్యాలు పెంచాలని, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆ తర్వాత ఎమ్మెల్యే పార్థసారధి కస్తూరిబా బాలికా విద్యాలయాలపై మాట్లాడారు.



## అధికవడ్డీ రుణాలపై వడ్డీ తగ్గింపు

- ఏటా 2వేల కోట్లు ఆదా అయ్యేలా చర్యలు
- మైనింగ్ శాఖలో 33 శాతం ఆదాయం మెరుగు
- ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరుగుదల
- ఒక్క ఓటుతో ఎన్నో అభివృద్ధి, సంక్షేమాలను చేపట్టాం
- వైసీపీ నెవర్ ఎగైన్.. కూటమి వన్స్ ఎగైన్'
- జగన్ రాష్ట్రానికి అతి ప్రమాదకరమని ప్రచారం జరగాలి
- అసెంబ్లీలో బడ్జెట్ సమాధానంలో మంత్రి పయ్యావుల కేశవ్

అమరావతి,ఫిబ్రవరి19 : అధిక వడ్డీలతో తెచ్చిన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించేలా సంప్రదింపులు జరుపుతు న్నామని ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. సుమారు రూ.2 వేల కోట్ల మేర వడ్డీలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పా రు. ఏడాదికి రూ.2 వేల కోట్లు ఆదా అయితే.. చాలా పథకాలు సమర్థవం తంగా అమలు చేయవచ్చన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే మైనింగ్ శాఖలో 33 శాతం, ఎక్సైజ్ శాఖలో 24 శాతం ఆదాయం పెరిగిందని వివరించారు. గత ప్రభుత్వంలో గనులు, ఎక్సైజ్ ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్లిందని వైసీపీపై పయ్యావుల విమర్శలు గుప్పించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై జరిగిన చర్చలో భాగంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో సమాధానం ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూనే.. వైసీపీ గత పాలనపై మంత్రి మండిపడ్డారు. 'వైసీపీ నెవర్ ఎగైన్.. కూటమి వన్స్ ఎగైన్' అంటూ పయ్యావుల వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రా నికి వైసీపీ హానికరం అనే స్టాట్యూటరీ వార్నింగ్ నిరంతరం ఇస్తూనే ఉండాలని స్పష్టం చేశారు. ఇజ్రాయిల్ దేశస్థుల తరహాలో ప్రజలు కూడా మన రాష్ట్రం అనే భావనను పెం పొంది ంచుకోవాలని సూచించారు. కూటమి జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన లాభాలను.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిపిన భూ కేటాయింపుల వల్ల కలిగిన నష్టాలను మంత్రి సభలో ఏకరువు పెట్టారు.



సూర్యుడిపై భారీ

## విస్ఫోటనాలు

మానవాళికి ముప్పు ఉందా?

ఢిల్లీ,: అనంత విశ్వంలో మన జీవనాధారమైన సూర్యుడు ప్రస్తుతం అత్యంత చురుకైన దశలోకి ప్రవేశిస్తున్నాడు. శాస్త్రవేత్తలను ఆశ్చర్యానికి గురిచేస్తూ సూర్యుడి ఉపరితలంపై కేవలం ఒకే రోజులో 17 భారీ పేలుళ్లు నమోదయ్యాయి. ఇవి సాధారణ సౌరజ్వాలలు కావు, అత్యంత శక్తివంతమైన 'ఎక్స్-క్లాస్' శ్రేణికి చెందినవి. తాజాగా కనిపించిన ాూ=4366 అనే విస్తారమైన సన్‌స్పాట్ ఈ ఉగ్ర పరిణామాలకు కేంద్రంగా మారింది. దాని విస్తీర్ణం మరియు చురుకుదనం దృష్ట్యా, ఖగోళ శాస్త్రవేత్తలు దీనిని 1859లో ప్రపంచాన్ని కుదిపేసిన క్యారింగ్‌టన్ ఈవెంట్ పరిస్థితులతో పోలుస్తున్నారు.



తిరుమల లడ్డూ కల్తీపై వైసిపి క్షమాపణలు

## చెప్పాలి

కల్తీ జరిగిందని నాటి ఛైర్మన్లు సైతం అంగీకరించారు

మంత్రి అచ్చన్నాయుడు ఆగ్రహం

అమరావతి,ఫిబ్రవరి 19 : వైసిపి నేతలు క్షమాపణలు చెప్పిన తరవాతనే చర్చకు ప్రభుత్వం అంగీకరిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శాసనమండలిలో తిరుపతి లడ్డూలో కల్తీ జరుగలేదని వైసీపీ నాయకులు చెప్పింది అబద్ధమని మంత్రి ఆరోపించారు. కల్తీ నెయ్యి అంశంపై చర్చ జరపాలంటే ముందు వారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



కొడాలి, వల్లభనేని విషయంలో

## కిం కర్తవ్యం

విజయవాడ: రాజకీయాల్లో కొన్ని నియోజకవర్గాలది ప్రత్యేక స్థానం. ముఖ్యంగా ఉమ్మడి కృష్ణాజిల్లాలోని గుడివాడ, గన్నవరం నియోజకవర్గాలు ఎప్పుడు హాట్ గానే ఉంటాయి. దీనికి కారణం అక్కడ వరుసగా కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ గెలుస్తూ రావడమే. ఇద్దరూ టిడిపి నుంచి తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన వారి. అయితే ఉన్నఫలంగా వారిద్దరూ టిడిపి నాయకత్వంతో పాటు చంద్రబాబు తీవ్రంగా వ్యతిరేకించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఇద్దరూ ఫైర్ బ్రాండ్లే. చంద్రబాబుతో పాటు లోకేష్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తూ రాష్ట్రంలోనే గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో ఒకరు జైలుకు వెళ్లి అనారోగ్యానికి గురయ్యారు. మరొకరు వెళ్లకుండానే ఆరోగ్య పరమైన సమస్యలను ఎదుర్కొన్నారు. అయితే ఆ ఇద్దరూ యాక్టివ్ కాకపోవడంతో ఏం చేయాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పాలుపోవడం లేదు.కొడాలి నాని 2004 నుంచి 2019 వరకు వరుసగా నాలుగు సార్లు గుడివాడ నుంచి గెలిచారు. రెండుసార్లు టిడిపి నుంచి ప్రాతినిధ్యం వహించారు. మరో రెండు సార్లు వెసీపీ తరపున గెలిచారు. జగన్మోహన్ రెడ్డి ఆయనకు మంత్రిగా అవకాశం ఇచ్చారు. అయితే వ్యక్తిగత దూకుడుతో వివాదాస్పద ముద్ర తెచ్చుకున్నారు కొడాలి నాని. 2024 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత నియోజకవర్గానికి దూరమయ్యారు.



టీటీడీ నెయ్యి టెండర్లపై..

## వైసీపీ ఆరోపణలు

తీవ్రంగా ఖండించిన టీటీడీ, హెరిటేజ్

తిరుమల: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కోసం సేకరించే నెయ్యి టెండర్ల విషయంలో అవకతవకలు జరిగాయంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలు తీవ్ర దుమారాన్ని రేపాయి. హెరిటేజ్ ఫుడ్స్‌కు సంబంధించిన ఇందాపూర్ డెయిరీకి అధిక ధరలకు కాంట్రాక్టులు కట్టబెట్టారని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ఈ ఆరోపణలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ), హెరిటేజ్ ఫుడ్స్ సంస్థలు తీవ్రంగా ఖండించాయి. తప్పుడు ఆరోపణలు చేశారంటూ బొత్స సత్యనారాయణకు హెరిటేజ్ ఫుడ్స్ లీగల్ నోటీసు జారీ చేసింది. ఈ వివాదంపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందిస్తూ, నెయ్యి సేకరణ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని స్పష్టం చేశారు.

# అఘోరి రోజు ఆదాయం 30 వేలు..!



హైదరాబాద్: శవ్యాప్తంగా సంచలనం రేపిన 'అఘోరీ శ్రీనివాస్' ని అంత తేలికగా మర్చిపోగలమా?..మగవాడు అయినప్పటికీ లేడీ అఘోరీ గా మారి, మాయ మాటలు చెప్పి, అమాయకులను మోసం చేసి కోట్ల రూపాయిల సంపాదన అతి తక్కువ సమయం లోనే సంపాదించాడు. అంతే కాదు, ఇతను ఆడవాళ్లను లొంగదీసుకోవడం లో కూడా నేర్పరి. శ్రీ వర్షిణి అనే అందమైన అమ్మాయిని మాయ మాటలు చెప్పి తన వెంట తిరిగేలా చేసాడు. రెండు నెలల పాటు ఆ అమ్మాయి అతనితో కలిసి ప్రయాణం చేసింది. కుటుంబ సభ్యులు వర్షిణి కోసం వెతకాని ప్రదేశం అంటూ లేదు. అంతలా మాయ చేసి తన వెంట తీసుకొని వెళ్ళిపోయాడు. అయితే ఎట్టకేలకు అఘోరి శ్రీనివాస్ దుర్మార్గాలను గమనించిన పోలీసులు అతన్ని అదుపులో తీసుకున్నారు. అయితే రెండు నెలల పాటు అతనితో కలిసి తిరిగి శ్రీ వర్షిణి అనే అమ్మాయి, రీసెంట్ గా ఒక ఇంటర్వ్యూ ఇచ్చింది.

ఈ ఇంటర్వ్యూ లో ఆమె మాట్లాడిన మాటలు చూస్తే ఆశ్చర్యపోక తప్పదు. ఆమె మాట్లాడుతూ 'రెండు నెలల పాటు నేను అతనితోనే ఉన్నాను. దేవాలయాలకు బాగా తిప్పేవాడు, అక్కడ ప్రసాదాలు తీసుకోవడం, పడుకోవాలని అనుకుంటే ఎక్కడైనా పెట్రోల్ బంక్ వద్ద కారు ఆపేసి నిద్రపోవడం వంటివి చేసేవాడు. మంచి ఫేమ్ ఉన్న వ్యక్తి కాబట్టి, భక్తులు ఆయన కారు స్టిక్కరింగ్ ని చూసే వచ్చేవాళ్ళు. ఒక్కొక్కరు 500 , లేదా వెయ్యి రూపాయిలు ఇవ్వడం, కారు కి పెట్రోల్ ఫుల్ ట్యాంక్ చేయించడం, ఫుడ్ తినిపించడం, ఖరీదైన బట్టలు పెట్టడం వంటివి చేసేవారు.

అలా రోడ్డు మీద వెళ్తున్న సమయం లో అతనికి ఎవరో ఒకరు ఎంతో కొంత డబ్బులు ఇస్తూనే ఉండేవాళ్ళు. అలా రోజుకి అతను పాతిక నుండి 30 వేల రూపాయిలు సంపాదించేవాడు. పెట్రోల్ ఫ్రీనే, డబ్బు ఫ్రీనే, ఆహారం ఫ్రీనే, ఇంకేమి ఉంది చల్లగా ంఅ పెట్టుకొని పాడుకోవడమే అతను చేసే పని' అంటూ చెప్పుకొచ్చింది. ఇంత జరుగుతుంటే మీకు అతన్ని ఎప్పుడు ప్రశ్నించాలని అనిపించలేదా అని యాంకర్ అడిగిన ప్రశ్నకు, వర్షిణి సమాధానం చెప్తూ 'ఆశ్రమాన్ని నిర్మించాలని అనేవాడు. నేను అతన్ని అప్పట్లో గుడ్డిగా నమ్మేసాను, ఒక ట్రాన్స్ లోకి వెళ్ళిపోయాను. అతనే లోకం అంటూ తిరిగాను కదా, అందుకే అన్నీ నమ్మేదాన్ని' అంటూ చెప్పుకొచ్చింది. మీ కుటుంబ సభ్యులు నిన్ను అతి కష్టం మీద వెతికి మూడు వారాల తర్వాత ఇంటికి తిరిగి తీసుకొచ్చారు కదా, అప్పుడు మళ్లీ మీరెందుకు పారిపోయారు అని యాంకర్ అడగ్గా 'దాదాపుగా పారిపోయాను అనే అనుకోండి, కానీ మధ్యలో కొంతమంది ఉన్నారు. వాళ్ళ వల్లే నేను వెళ్లాల్సి వచ్చింది' అంటూ చెప్పుకొచ్చింది.

# హాట్ టాపిక్ గా వైసీపీ నేతల ఆస్తులు



విజయవాడ, : గత పదేళ్ల కాలంలో ఎంపీల ఆస్తుల్లో జరిగిన మార్పులపై ఏడీఆర్ సంస్థ చేసిన తాజా అధ్యయనం దేశ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారి తీసింది. కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా 2014 నుంచి 2024 వరకు వరుసగా మూడు సార్లు గెలిచిన 102 మంది ఎంపీల ఆస్తుల వివరాలను ఈ సంస్థ విశ్లేషించింది. ఈ అధ్యయనంలో అత్యంత వేగంగా ఆస్తులు పెరిగిన ఎంపీల జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన నేతలు కీలక స్థానాల్లో నిలవడం విశేషంగా మారింది.టాప్ మూడు ఎంపీల్లో ఇద్దరు ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారే కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అంతేకాదు, ఆ ఇద్దరూ ఒకే రాజకీయ పార్టీ అయిన వైసీపీకి చెందిన వారు కావడం మరింత ఆసక్తికర అంశం. రాజంపేట లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మిథున్ రెడ్డి ఆస్తులు పదేళ్లలో ఏకంగా 550 శాతం పెరిగినట్లు ఏడీఆర్ వెల్లడించింది. 2014లో ఆయన ఆస్తులు సుమారు రూ.22 కోట్లుగా ఉండగా, 2019 నాటికి రూ.66 కోట్లకు చేరాయి. 2024లో ఇవి రూ.146 కోట్లకు పెరిగినట్లు అఫిడవిట్‌లో నమోదైంది. ఈ వేగవంతమైన పెరుగుదలతో దేశవ్యాప్తంగా అత్యధికంగా ఆస్తులు పెరిగిన ఎంపీల్లో ఆయన మూడో స్థానంలో నిలిచారు.ఇక కడప లోక్‌సభ నియోజకవర్గం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆస్తులు కూడా గణనీయంగా పెరిగాయి. 2014లో ఆయన ప్రకటించిన ఆస్తుల విలువ రూ.7 కోట్లుగా ఉండగా, 2019 నాటికి రూ.18 కోట్లకు చేరింది. 2024 ఎన్నికల సమయంలో ఇవి రూ.40 కోట్లుగా నమోదయ్యాయి. ఆస్తుల పెరుగుదల పరంగా చూస్తే ఆయన దేశంలో 15వ స్థానంలో నిలిచినట్లు ఏడీఆర్ నివేదిక పేర్కొంది.ఈ ఇద్దరిని మించి టాప్ స్థానంలో నిలిచిన ఎంపీ జార్ఖండ్‌కు చెందిన విజయ్ కుమార్ హన్సదక్ అని అధ్యయనం స్పష్టం చేసింది. జార్ఖండ్ ముక్తి మోర్చా పార్టీకి చెందిన ఈ నేత రాజ్ మహల్ లోక్‌సభ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2014లో ఆయన ఆస్తులు కేవలం రూ.68.63 లక్షలుగా ఉండగా, 2024 నాటికి రూ.6 కోట్లకు పెరిగాయి. ఇది దాదాపు 804 శాతం పెరుగుదలగా ఏడీఆర్ లెక్కించింది.తెలంగాణకు చెందిన హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆస్తులు కూడా పదేళ్లలో 488 శాతం పెరిగినట్లు నివేదిక వెల్లడించింది. ఈ జాబితాలో ఆయన 24వ స్థానంలో నిలిచారు. ఇక ఏపీ నుంచి టీడీపీ తరఫున గెలిచిన ఏకైక ఎంపీ, ప్రస్తుత కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆస్తులు 177 శాతం పెరిగాయి. పెరుగుదల పరంగా ఆయన 28వ స్థానంలో ఉన్నారు.

ఇదిలా ఉండగా, ఆస్తులు తగ్గిన అరుదైన ఉదంతంగా కేంద్ర జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్ పేరు వినిపిస్తోంది. గుజరాత్‌లోని నవ్‌సారి నుంచి హ్యాట్రిక్ విజయాలు సాధించిన ఆయన ఆస్తులు పదేళ్లలో 47 శాతం తగ్గినట్లు తేలింది. 2014లో రూ.74.47 కోట్లుగా ఉన్న ఆయన ఆస్తులు 2024 నాటికి రూ.39.49 కోట్లకు తగ్గాయి. మొత్తంగా దేశవ్యాప్తంగా ఎంపీల ఆస్తుల సగటు పెరుగుదల 110 శాతంగా ఉందని ఏడీఆర్ నివేదిక వెల్లడించింది. టాప్ 10లో ఐదుగురు బీజేపీ ఎంపీలు ఉండగా, వైసీపీ రెండో స్థానంలో నిలవడం గమనార్హంగా మారింది.

# ఒక్క అడుగుతో పెద్ద మార్పు!



'పక్షులు మానవునికి జీవన గమనం నేర్పుతాయి. వాటిని కాపాడటం మన కర్తవ్యం' అంటారు భారతదేశ పక్షి శాస్త్ర పితామహుడు సలీం అలీ. జీవ పరిణామ క్రమంలో ఉద్భవించిన అద్భుత జంతుజాలమే పక్షులు. ఈ సృష్టిలో పక్షులది ఒక ప్రత్యేకమైన స్థానం. ప్రకృతికి అందాన్ని, మానవాళికి జీవవైవిధ్యంతో పాటు ఆనందాన్ని అందిస్తాయి. 'భూమిపై జీవితం యొక్క గొప్ప ఆనందాలలో పక్షుల గానం ఒకటి' అంటారు ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు రాబర్ట్ లిండ్. వీటి జీవన విధానం మనిషికి సహనాన్ని, శ్రమను, స్వేచ్ఛను నేర్పుతాయి. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలకమైన పాత్ర పోషిస్తాయి. పక్షులు–పర్యావరణం మధ్య ఉన్న అవినాభావ సంబంధం మానవాళి మనుగడకు అత్యంత ముఖ్యమైనది. వ్యవసాయంలో కీలకమైన పాత్ర వహిస్తాయి. పంటలకు హానిచేసే, కీటకాలను, పురుగులను తినడం ద్వారా తెగుళ్లు రాకుండా పరోక్షంగా పంటలను రక్షిస్తాయి. పువ్వుల్లోని పుప్పొడిని ఒకచోటు నుండి మరోచోటుకు తీసుకువెళ్లి పునరుత్పత్తికి సహాయపడతాయి. విత్తనాలను వ్యాప్తి చేయడంలో సహాయపడటం ద్వారా అడవుల పెరుగుదలకు సహకరిస్తాయి. చనిపోయిన జంతువులను తినే రాబందు వంటి పక్షులైతే పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడంలోనూ సహాయపడతాయి. అందుకే–'పక్షులు వ్యవసాయానికి, పర్యావరణానికి సహజ మిత్రులు' అంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే, పక్షులు మానవాళికి అవసరమైన ఆహార గొలుసులో ముఖ్యమైన భాగంగా ఉంటూ పర్యావరణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి.


ఈ ప్రాముఖ్యతను వివరిస్తూ 'ప్రతిదీ మరొకదానితో ముడిపడి ఉంది' అంటారు జాన్ ముయిర్. పర్యావరణంలోని ఈ సంక్లిష్టమైన సంబంధాలలో పక్షులు ఒక ముఖ్యమైన బంధం. పక్షులు, మూగజీవాలు కళ్ల ముందే చనిపోతున్నా పెద్దగా పట్టించుకోరు చాలామంది. కానీ, ఓ పక్షి ప్రాణాలు కాపాడేందుకు స్వయంగా జడ్జి, కలెక్టర్ రంగంలోకి దిగారు. కన్నూరు జిల్లా, ఉల్లిక్కల్ పంచాయతీ పరిధిలోని మూసేసిన ఓ టెక్స్‌టైల్ షాపు గ్లాస్ ప్యానెల్‌లో ఓ పక్షి చిక్కుకుంది. ఆ ప్యానెల్‌లో నుంచి బయట పడేందుకు శతవిధాలా ప్రయత్నిస్తుంది. కానీ సాధ్యం కాలేదు. పక్కనున్న షాపులవాళ్లు చూసినా కాపాడలేని పరిస్థితి. బిజినెస్ పార్ట్‌నర్స్ మధ్య ఏర్పడిన వివాదం కారణంగా ఆ షాపును కొన్ని నెలల క్రితం కోర్టు సీజ్ చేసింది. షాపు తెరవాలంటే, కోర్టు అనుమతి తీసుకోవాల్సిందే. ఇందుకోసం జిల్లా కలెక్టర్, ఫైర్ డిపార్ట్‌మెంట్ అధికారులు కూడా రంగంలోకి దిగారు. దీనిపై స్పందించిన జడ్జి%ొ% నేరుగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. షాపును తెరిపించి, మూడు రోజులపాటు గ్లాస్ ప్యానెల్‌లో చిక్కుకున్న పక్షిని ప్రాణాలతో కాపాడారు. ఆ పక్షి%ొ% స్వేచ్ఛగా గాల్లోకి ఎగిరిపోయింది. అయితే, పక్షుల మనుగడ నేడు ప్రమాదంలో పడింది. ఈ ఒక్క పక్షినైతే రక్షించగలిగారు. కానీ, పట్టణీకరణ, అడవుల నిర్మూలన, కాలుష్యం, వ్యవసాయంలో రసాయనాల వినియోగం వల్ల పక్షుల ఆవాసాలు తగ్గిపోతున్నాయి. ఆహారం లభించక, విషపూరితమైన వాతావరణంలో జీవించలేక అనేక పక్షి జాతులు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడింది.

# వ్యవసాయం అతిపెద్ద ఉత్పాదక రంగం



న్యూఢిల్లీ, : సృవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. వ్యవసాయరంగ నిపుణులు ఇదే అభిప్రాయ పడుతున్నారు. నిరుద్యోగులు గ్రామాలకు తరలాలని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని నిపుణుల హెచ్చరికలు పట్టించుకోవడం లేదు. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి.

# ఆటబొమ్మలతో అందమైన ఇల్లు



చిన్న పిల్లలు ఆడుకునేందుకు అవసరం ఉన్నా లేకపోయినా రకరకాల బొమ్మలు కొనేస్తుంటాం. కొన్ని రోజులకే అవి విరిగిపోవడమో, పాడైపో వడమో జరుగుతుంది. కొంత కాలం తరువాత ఏ ఉపయోగం లేనివా టిని చెత్తబుట్టలో పడేస్తాం. అయితే కేరళకి చెందిన ఓ ఇంటివారు అలా చేయలేదు. పిల్లలు ఆడిపారేసిన రకరకాల ఆటబొమ్మలతో అందమైన ఇంటిని కట్టుకున్నారు. వృత్తాకారంలో ఎటు వెళ్లినా ఇంట్లోకి వెళ్లేలా గుమ్మాలు పెట్టుకున్నారు. వారి వ్యక్తిగత గోప్యతకి భంగం కలగకుండా మంచి పడక గది నిర్మించుకున్నారు. తమ సృజనాత్మకతని పదిమందికి తెలియజేయాలని, ఇంటిని చూసేందుకు సందర్శకులకి కూడా అనుమతి ఇచ్చారు. దీంతో ఆ ఇంటి గురించి అందరికీ తెలిసింది. పిల్లలైతే తాము ఆడుకున్న వస్తువులతో కట్టిన ఆ ఇంటిని చూసి అక్కడే ఉండిపోతున్నారంట. కేరళ వడకరలో ఈ ఇంటి నిర్మాణం ఉంది. పెద్ద పెద్ద చెట్ల మధ్య కట్టిన ఈ బొమ్మల ఇంటిని 'వాల్ మేకర్స్' అనే సంస్థ ఫౌండర్ అయిన విను డానియల్, ఆయన బృందం నిర్మించింది. మొత్తం 6200 విరిగిపోయిన ఆటబొమ్మలను ఇంటి నిర్మాణం కోసం ఉపయోగించారు. వృత్తాకారంలో ఉన్న ఈ ఇంటి మధ్యలోకి, మూడు ద్వారాల గుండా వెళ్లేలా కట్టారు. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా ఉన్న పెద్ద వరండా ఇంటి అందాన్ని రెట్టింపు చేసినట్లు ఉంటుంది. ఇంటి మధ్యలో గాజు పైకప్పుతో నిర్మించిన అంతర్గత ప్రాంగణం వల్ల సూర్యకాంతి సహజంగా లభిస్తుంది. కుటుంబ సభ్యులు, సందర్శకులు ఎవరికీ ఇబ్బంది లేకుండా దేనికదే ప్రత్యేకమైన గదులు నిర్మించారు. మంగుళూరు పెంకుల మధ్య విరిగిపోయిన బొమ్మలని అందంగా, నైపుణ్యంగా అమర్చిన తీరు చూస్తే ఔరా అనకుండా ఉండలేం. అంత అందంగా, నైపుణ్యంగా వాటిని పెట్టిన విధానం పిల్లలకే కాదు, పెద్దలకి కూడా ఆశ్చర్యం కలిగిస్తుంది. విదేశీ నిర్మాణశైలి కూడా ఈ ఇంట్లో కనిపిస్తుంది. జపాన్ శైలిలో షోజి తెరలను ఉపయోగించారు. దీనివల్ల ఇల్లు చాలా చల్లగా ఉంటుంది. లైబ్రరీ, వంటగదిని చూసి, యజమానుల అభిరుచి గురించి అందరూ మాట్లాడుకుంటారు. 'టారు స్టోరీ రెసిడెన్స్'గా చలామణి అవుతున్న ఈ ఇంటి నిర్మాణంలో వాడిన ప్రతి బొమ్మ అక్కడికి వచ్చిన వారికి ఒక్కో కథ చెబుతుంటాయి.

# ఫేమస్ ఫంక్షన్ హాల్ సీజ్..

హైదరాబాద్: ప్రభుత్వ స్థలంలో నిర్మించిన చాలా వరకు నిర్మాణాలు హైడ్రా వచ్చిన తర్వాత ఒక్కోటి బయటకు వస్తు న్నాయి. కొంత మంది అక్రమ కట్టాలు విషయంలో ఫిర్యాదు చేసేం దుకు హైడ్రా దాక వెల్లకుండా.. ఆ పరిధి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. అక్కడ నిజంగానే అక్రమ కట్టడం జరిగిందా లేదా అనేది అధికారులు నిర్ధారించుకొని వాటిని కూల్చేస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో ఏ నిర్మాణాలు చేపట్టవద్దని ప్రభుత్వం చెబుతున్నా.. చాలా మంది పెడచెవిన పెడుతున్నారు. ఈ కోవలోకే వస్తుంది ఈ ఘటన. హైదరాబాద్ లో ఫేమస్ ఫంక్షన్ హాల్ ను రెవెన్యూ అధికారు లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ భూముల పై అక్రమ కట్టడాలు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు చర్యలు వేగవంతం చేస్తున్నారు. తాజాగా హిమాయత్‌నగర్‌లో హైదరగూడ అపోలో ఆస్పత్రి ఎదురుగా ఉన్న ఈఎఫ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌ను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఈ స్థలం ప్రభుత్వానికి చెందిందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో.. పోలీసులు భద్రత కల్పించగా అధికారుల బృందం స్వాధీనం చేసుకుందిఈ వ్యవహారం చాలా కాలంగా న్యాయపరమై న వివాదంలో ఉంది. ఫంక్షన్ హాల్ యజమానులు ప్రభుత్వ భూమిలో వ్యాపారం నడుపుతున్నారని గతంలో కేసు నమోదైంది. చివరికి సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో ఈ చర్య సపట్టారు. ఈ సందర్భంగా మజ్లీస్ నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం కూడా చోటుచేసుకుంది. హైడ్రా ఏర్పడిన తర్వాత నగరంలో అనేక అక్రమ నిర్మాణాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటివరకు ప్రజలు అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు చేసేందుకు నేరుగా హైడ్రాకు వెళ్లకపోయినా.. పరిధి రెవెన్యూ అధికారులకు సమాచారం అందిస్తే అక్కడి పరిశీలన తర్వాత నిర్మాణం చట్టబద్ధమా కాదా అనేది నిర్ధారిస్తున్నారు. అక్రమంగా తేలితే వాటిని కూల్చివేయడం లేదా స్వాధీనం చేసుకోవడం జరుగుతోంది. ప్రభుత్వం తరచూ ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తోంది. ప్రభుత్వ భూముల్లో ఎలాంటి కట్టడాలు, వ్యాపారాలు, ఫంక్షన్ హాళ్లు లేదా వాణిజ్య ప్రాజెక్టులు చేయకూడదని స్పష్టం చేస్తోంది. అయినప్పటికీ కొంతమంది పెద్దల మద్దతుతో అక్రమంగా భూములను ఆక్రమించి వాణిజ్య కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఈఎఫ్ గార్డెన్ ఘటన కూడా అదే తరహాలో వెలుగులోకి వచ్చింది. అనేక ప్రాంతాల్లో ఇలాంటి కేసులు బయటపడుతున్నాయి. శివార్లలో గాని, వాణిజ్య కేంద్రాల్లో గాని అక్రమ కట్టడాలు గుర్తించిన వెంటనే హైడ్రా బృందాలు అక్కడికి చేరుకొని చర్యలు తీసుకుంటున్నాయి. ప్రజలు కూడా ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు.

## పల్లెల అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే


కొడిమ్యాల: కొడిమ్యాల మండలంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం పర్యటించారు ముందుగా స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో మండలానికి చెందిన 46 ముఖ్యమంత్రి సహాయ నిధి 12,16,500 విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందించారు, తరువాత కొడిమ్యాల మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించేఎస్ జి ఎఫ్ –అండర్– 14అండర్ –17 క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు తరువాత దమ్మయ్యపేట గ్రామంలో వరదరాయ చెరువును పరిశీలించి త్వరతగతిన పనులు చేపడతామని తెలిపారు తరువాత అంగన్వాడీ నూతన బిల్డింగ్ భూమిపూజ చేసి ఒడ్డెర కులసంఘ భవనం ప్రారంభించారు స్థానిక మహిళల కోరికమేరకు వెంటనే కలెక్టర్ తో మాట్లాడి బ్రతుకమ్మ తెప్ప నిర్మాణంతో పాటు హైమస్ లైట్లను పండగ లోపు ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చారు రాబోవు రోజుల్లో దమ్మయ్య పేట గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంపాదకీయం

## గిగ్ వర్కర్లకు పని భద్రత కరవు

అభివృద్ధి ముసుగులో 'గిగ్' వర్కర్ల పేరుతో కొత్త సేవలు విస్తరిస్తున్నాయి. వినిమయదారులు ఉన్న చోటికే వాహనాలు ఆన్‌లైన్ బుకింగ్‌తో వస్తున్నాయి. వినియోగదారులకు ఇది సౌకర్యవంతంగా ఉన్నది. మరి డ్రైవర్ల పరిస్థితేమిటి? కస్టమర్లతో వీరు వ్యక్తిగతంగా పని కుదుర్చుకొని పూర్తి చేస్తారు. దానికి పరిహారం వినియోగదారుల నుంచి పొందుతారు. ప్రత్యేకంగా 'యాజమాన్యం– కార్మికులు' అన్న సంబంధం ఉండదు. చేసిన కాలానికి కాకుండా, పూర్తి చేసిన పనికి పరిహారం పొందుతారు. సంప్రదాయంగా ఉండే పనిస్థలం ఉండదు. ఇది సమిష్టి,సామూహిక కృషి కాదు. ఉబెర్, ఓలా, పోర్టర్ తదితర ప్లాట్ ఫారాలకు అనుసంధానంగా పనిచేసే వారితోపాటు, అనుసంధానం కాని ఇతర కార్మికులు కూడా, ఈ పద్ధతిలో పనిచేసే వారంతా 'గిగ్' వర్కర్స్ అంటున్నారు. కానీ క్రమంగా, ప్లాట్‌ఫారంతో అనుసంధానం కాకుండా ఉండే 'గిగ్' వర్కర్స్ నిలదొక్కు కోవడం సాధ్యం కాదు. ఏదో ఒక యాప్ ప్రాతిపదికన పనిచేసే ప్లాట్‌ఫారంతో అనుసంధానం కావల్సిందే. పూర్తిగా ఇదే జీవనాధారంగా పనిచేసే వారితో పాటు, పార్ట్‌టైమ్ ఆదాయం కోసం చేసే వారి సంఖ్య కూడా పెరుగుతున్నది. ఇప్పుడిప్పుడే ఈ రంగంలో యువతులు కూడా ప్రవేశిస్తున్నారు. తెలంగాణలో 8 నుంచి 10 లక్షల మంది గిగ్ వర్కర్స్ ఉంటారు. అత్యధికులు హైదరాబాద్, పరిసర ప్రాంతాలలో పనిచేస్తున్నారు. వీరి పని స్వభావం స్థూలంగా అత్యంత అస్థిరమైన, అనిశ్చితమైంది. వీరికి కార్మిక చట్టాలేవీ వర్తించవు. లేబర్ కోడ్స్ కూడా వీరి సమస్యలకు పరిష్కారం చూపలేదు. యాప్ ప్రాతిపదికన వీరితో పని చేయిస్తున్న ప్లాట్‌ఫారాల యాజమాన్యాల మీద కూడా చట్టపరమైన పర్యవేక్షణ లేదు. వీరికి కూడా ఏ చట్టమూ వర్తించదు. కార్మికులకూ, వినియోగదారులకు మధ్య తాము మధ్యవర్తులంగానే సేవలందిస్తున్నామనీ, ఈ కార్మికులతో తమకేం సంబంధం లేదనీ ఇప్పటికే ప్రకటించారు. కార్మికుల గురించి ఎలాంటి బాధ్యత తీసుకోవడానికి సిద్ధంగా లేరు. పైగా తాము సామాజిక సేవలందిస్తున్నామంటున్నారు. వీరికి ఆదాయమే తప్ప బాధ్యతలు లేవు. ఏ సంబంధమూ లేదంటూనే, ఆన్‌లైన్‌లో కార్మికులను నియంత్రిస్తున్నారు. యాజమాన్యం నుంచి ఏక పక్ష నియంత్రణే తప్ప, కార్మికులు సంప్రదించేందుకు, ఫిర్యాదు చేసేందుకు అవకాశం లేదు. కార్మికులుగా వీరికి గుర్తింపు లేదు. పని భద్రత లేదు. సెలవులు, వైద్యం, ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ లాంటి సామాజిక భద్రతలేవీ వర్తించవు. పరిమిత ఆదాయం, అది కూడా స్థిరంగా ఉండదు. భౌతిక సమస్యలు, ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడులు పెరుగుతున్నాయి. గిగ్ ఆర్థిక వ్యవస్థ గొప్పదిగా ముం దడుగుగా ప్రచారం జరుగుతున్నది. యువతకు కొత్త అవకాశాలు అందిస్తున్నదని చెబుతున్నారు. ఈ పనికి ముద్దుపేర్లు పెట్టి మభ్యపెడుతున్నారు. కార్మికులు అని కాకుండా భాగస్వాములు (పార్ట్‌నర్స్) అని అంటున్నారు. నిజానికి బానిసలని చెప్పవచ్చు. వీరిని స్వతంత్ర కాంట్రాక్టర్లుగా చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ వీరు స్వతంత్రులుగా కనిపిస్తున్నప్పటికీ, స్వతంత్ర కార్మికులుగా కూడా లేరనేది స్పష్టం. ప్లాట్‌ఫారాల యాజమాన్యాల చుట్టూ, దిక్కులేని పక్షుల్లా తిరగవల్సి వస్తున్నది. మరో ప్రత్యామ్నాయం లేకనే ఈ పనిలో ఉండవల్సి వస్తున్నది. ఈ పని ఎప్పుడైనా ఉపయోగించుకోగలిగే విధంగా, కార్మికులకు అనువైనదిగా చెబుతున్నారు. కార్మికుల మీద ఎవరి నియంత్రణ, ఆధిపత్యం లేని స్వయం ప్రతిపత్తి ఉంటుందన్నారు. తమ పని మీద తమకే అధికారం, పట్టు ఉంటుందని ప్రచారం జరుగుతున్నది. వెంటవెంటనే చెల్లింపులు జరుగుతాయనీ, ఎక్కువ సమయం పని చేసి ఎంతైనా సంపాదించుకోవచ్చంటున్నారు. పనిలో చేరడానికి ఎలాంటి అవరోధాలు లేవు. ఒక సెల్‌ఫోన్, వాహనం, కనీసస్థాయిలో చదువుంటే చాలు అంటున్నారు. ఉపాధి సమస్యలు, నిరుద్యోగ సమస్య నుంచి ప్రజల దృష్టి మరలించడానికే ఈ వాదనలు. పెట్టుబడిదారీ వ్యవస్థ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకోసమే ఈ ప్రచారాలు. గిగ్ వర్కర్స్ అభద్రతా భావంతో సతమతమవుతున్నారు. అయినప్పటికీ వేగంగా విస్తరించడానికి రెండు కారణాలు. గిగ్ వర్కర్స్ అందించే సేవలు ప్రజలకు బాగా ఉపయోగపడుతున్నాయి. చవకగానూ, అందుబాటులో ఉంటున్నాయి. అందువల్ల వినియోగదారులు వీరి సేవలకు ఆకర్శితులవుతున్నారు. వినియోగదారులకది సౌకర్యవంతమైనదే! కానీ 'గిగ్' వర్కర్ల పాలిట శాపంగా తయారైంది. పెరుగుతున్న డిమాండ్‌ను ఉపయోగించుకొని, ప్లాట్‌ఫారాల యాజమాన్యాలు, యువత శ్రమను పిండుకుంటున్నారు. రోడ్డు ప్రమాదాలు, బెదిరింపులు జరిగినప్పుడు వీరికి భద్రత లేదు. వినియోగదారులు డబ్బు చెల్లించకపోతే యాజమాన్యానికి బాధ్యత లేదు. పోలీసులు చలానా వేస్తే డ్రైవర్ భరించవల్సి వస్తున్నది. బుక్ చేసి మధ్యలో క్యాన్సిల్ చేస్తే మినిమమ్ ఫేర్ లేదు. వెయిటింగ్ చార్జీ లేదు. రోడ్ బ్లాక్ అయినా, ట్రాఫిక్ సమస్య ఏర్పడినా రేటు మారదు. పైపులు, కంకర, ఇసుక, పశువుల రవాణాకు వేర్వేరు వాహనాలు ఉపయోగించాలి. వాహనంలో అదనపు లోడ్, అదనపు ఎత్తు లేదా పొడవు సరుకు లోడ్ చేయ టం చట్ట విరుద్ధం. అంగీకరించకపోతే డ్రైవర్లదే బాధ్యతగా క్యాన్సల్ చేస్తున్నారు. అంగీకరిస్తే పోలీసులు వేధిస్తున్నారు. ఒకే బండి, ఒకే కిరాయితో ముగ్గురు, నలుగురు కస్టమర్ల నుంచి సరుకు పిక్అప్ బుక్ చేస్తున్నారు. లోడింగ్, అన్‌లోడింగ్ పనులు కూడా డ్రైవర్లే చేయాలని వత్తిడి చేస్తున్నారు. ప్లాట్‌ఫారం యాజమాన్యం కస్టమర్లకు వెయింటింగ్ టైమ్ సౌకర్యం ఇస్తారు. ఆ భారం డ్రైవర్ల మీద పడుతున్నది. పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్స్‌లో 20 నుంచి 30 నిమిషాలు వృధా అవుతున్నది. ఎయిర్‌పోర్టుకు పోయేటపుడు చెల్లించే రేటు, తిరుగు ప్రయాణంలో ఇవ్వటం లేదు. గిగ్ వర్కర్స్‌కు టాయిలెట్స్, మంచినీరు, పార్కింగ్ స్థలం, నిలువ నీడ వంటి సమస్యలున్నాయి. వారంలో కనీసం 75 గంటలు పనిచేసి, అరవై శాతం పనితనం ప్రదర్శించిన వారికి మాత్రమే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నారు. కానీ ఇందుకు అనేక ఆంక్షలు. ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం ఆరు గంటల మధ్య లాగిన్ అయ్యింది మాత్రమే లెక్కలోకి తీసుకుంటారు. మిగిలిన సమయంలో తీసుకున్న బుకింగ్స్, లాగిన్ సమయం పరిగణలోకి తీసుకోరు. రోడ్డు ప్రమాదం జరిగితే, ఆ వారంలో 72 గంటలు లాగిన్ అయి ఉంటేనే వర్తిస్తుంది.కొన్ని యాజమాన్యాలు తమకూ, డ్రైవర్లకు మధ్య వెండార్స్ పేరుతో కొందరితో ఒప్పందం చేసుకుంటున్నారు. దగ్గరి బుకింగ్స్ అన్నీ వెండార్స్ పోతాయి. డ్రైవర్లను వెండార్స్ వైపు నెట్టుతున్నారు. కస్టమర్లు డ్రైవర్లకు నగదు చెల్లించినప్పటికీ, వీరు యాజమాన్యానికి ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి. జమ చేయాల్సిన మొత్తం రూ.2 వేలు దాటితే బుకింగ్స్ ఆగిపోతాయి. చెల్లించిన తర్వాతనే మొదలవుతాయి. సాధారణంగా రేట్లు పెరుగుతూ ఉండాలి. డ్రైవర్ల ఆదాయం పెరుగుతూ ఉండాలి. కానీ గత సంవత్సరంతో పోల్చితే సగానికి పడిపోయింది. యాజమాన్యాల వేధింపులకు అడ్డు, అదుపూ లేదు. బుకింగ్స్ ఒప్పకోలేదనే పేరుతో యాప్ ప్లాట్‌ఫారం నుంచి సస్పెండ్ లేదా డిస్మిస్ చేస్తారు. ఎక్కువ బుకింగ్స్ క్యాన్సిల్ అయినా ఐడీ బ్లాక్ చేస్తున్నారు.

# అమెరికాలో చలి బీభత్సం!



అమెరికాలో గత పది–ఇరవై ఏళ్లలో ఎన్నడూ లేనంతగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఈ వీకెండ్ లో 3 డిగ్రీల ఫారెన్ హీట్ కు ఉష్ణోగ్రతలు పడిపోవడంతో, బలమైన చలిగాలుల కారణంగా మైనస్ 14 డిగ్రీల వరకు చలి అనిపిస్తోంది.న్యూయార్క్, ఫిలడెల్ఫియా వంటి నగరాల్లో 4.3 కోట్ల మంది ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆర్కిటిక్ గాలులే దీనికి కారణమని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు వాతావరణ పరిస్థితుల కారణంగా 17 మంది మరణించగా, అందులో 13 మంది చలి కారణంగానే ప్రాణాలు విడిచినట్లు అధికారులు తెలిపారు.న్యూయార్క్ నగరంలో మైనస్ ఉష్ణోగ్రతల వల్ల బయట నివసించే ఐదుగురు వ్యక్తులు మృతి చెందారు. అలాగే టెక్సాస్, లూసియానాలో హైపోథెర్మియా వల్ల పలువురు మృతి చెందారు.మిస్సిసిపీలో సంభవించిన చారిత్రక ఐస్ స్టార్మ్ వల్ల భారీగా చెట్లు విరిగిపడటంతో పాటు రోడ్లు అత్యంత ప్రమాదకరంగా తయారయ్యాయి. దీంతో రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇకపోతే మంచు భారం వల్ల పలు ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు తెగిపోయాయి. అనేక రాష్ట్రాల్లో పవర్ గ్రిడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఒక్క టెన్నెస్సీలోనే 3లక్షల మంది కరెంట్ లేక అవస్థలు పడుతున్నారు. మిస్సిసిపీలో 1.5 లక్షల మంది అంధకారంలో ఉన్నారు. ఇలా అనేక లక్షలాది మంది అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నారు.దేశంలోని 2000 మైళ్ల విస్తీర్ణంలో ఒక అడుగు కంటే ఎక్కువ ఎత్తులో దట్టమైన మంచు వ్యాపించించింది. రహదారులను మూసేసింది.అంతేకాదు రవాణా శాఖపై దీని ప్రభావం తీవ్రంగా పడింది. 15కి పైగా రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు. తుఫాను ప్రభావంతో విమానయాన రంగం కుప్పకూలింది. ఇప్పటివరకు 19,000 విమానాలు రద్దు కాగా, వేలాది మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లోనే చిక్కుకుపోయారు.

## బంగ్లా జైలులో మాజీ ఎంపీ రమేశ్ చంద్రసేన్ మృతి




బంగ్లాదేశ్‌లోని దినాజ్‌పుర్ సెంట్రల్ జైలులో అవామీ లీగ్ పార్టీ సీనియర్ నేత,మాజీమంత్రి రమేశ్ చంద్రసేన్ (85) మృతి చెందారు. ఐదు సార్లు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన సేన్.. షేక్ హసీనా ప్రభుత్వం రద్దైన వెంటనే ఆయనపై జమాత్–ఎ–ఇస్లామి, బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ కార్యకర్తలు దాడి చేశారు. తర్వాత పోలీసులు అరెస్టు చేశారు.

## వలసదారులకు రక్షణ కల్పిస్తాం



వలసదారులకు రక్షణ కల్పించే ఉత్తర్వుపై న్యూయార్క్ నగర మేయర్ జోహ్రాన్ మమ్దానీ సంతకం చేశారు. న్యూయార్క్ పబ్లిక్ లైబ్రరీలో మత పెద్దలతో జరిగిన సమావేశంలో ఈ ఉత్తర్వుపై ఆయన సంతకం చేశారు. ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) వంటి సమాఖ్య సంస్థలు, గ్యారెజీలు, పాఠశాలలు లేదా ఆస్పత్రులు వంటి ప్రయివే టు ఆస్తులను వారెంట్ లేకుండా యాక్సెస్ చేయలేవని ఈ ఉత్తర్వు పేర్కొంది. ముఖ్యంగా ఐసీఈతో డేటా భాగస్వామ్యాన్ని పరిమితం చేయడం ద్వారా రక్షణ చర్యలకనుగు ణంగా ఉన్నట్టు ధ్రువీకరించడానికి నగర పరిపాలనకు రెండు వారాల సమయం ఇస్తున్నట్టు ఈ ఉత్తర్వు వెల్లడించింది.

# అంధులకు తోడుగా రోబో శునకం




చైనాలో కృత్రిమ మేధ వినియోగంతో అనేక ప్రజా ప్రయోజనకర ఉత్పత్తులు అందుబాటులోకి వస్తున్నాయి. ఎఐ, రోబోటిక్స్ రంగాన చైనా దూసుకుపోతోంది. ఈ క్రమంలో తాజాగా దృష్టి లోపం ఉన్న ప్రయాణికుల కోసం షెన్‌జెన్ మెట్రో ఏఐ ఆధారిత రోబోటిక్ 'గైడ్ డాగ్'ను ప్రారంభించింది. ప్రపంచ రైలు రవాణా పరిశ్రమలో ఇలాంటి సాధనాన్ని ఉపయోగించడం ఇదే మొదటిసారి అని దేశీయ మీడియా సంస్థలు తెలిపాయి. క్సియాసాన్ అని పిలవబడే ఈ స్మార్ట్ రోబోటిక్ గైడ్ డాగ్ (చిన్న వెల్లుల్లి) దక్షిణ చైనాలోని గువాంగ్‌డాంగ్ రాష్ట్రం పుటియన్ జిల్లాలో ఉన్న హువాంగ్‌ముగాంగ్ రవాణా కేంద్రంలో ట్రయల్ కార్యకలాపాలు ప్రారంభించింది.

దృష్టి లోపం తక్కువగా ఉన్న వారు మెట్రో స్టేషన్లలో తిరగడానికి ఇది సహాయకారిగా వ్యవహరిస్తుంది. రైలు రవాణాలో ఇలాంటి సర్వీసును ప్రారంభించడం ఇదే ప్రథమం. వికలాంగులకు మద్దతు ఇవ్వడంలో ఏఐ పాత్రను ఇది నొక్కి చెబుతోంది.

రోబోటిక్ గైడ్ డాగ్‌కు భద్రతకు సంబంధించిన పరీక్షలు, తనిఖీలు పూర్తయ్యాయి. ఒక నెల రోజుల పాటు దృష్టి లోపం ఉన్న ప్రయాణికుల వెంట సిబ్బంది ఉంటూ సహకారాన్ని అందిస్తారు. పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతం అయితే ఇతర స్టేషన్లలో కూడా దీనిని ప్రవేశపెడతారు. 12వ జాతీయ వికలాంగుల క్రీడలకు మద్దతుగా ఈ ప్రాజెక్టును రూపొందించారు.

# ఇజ్రాయిల్ దాడిలో పాలస్తీనా భద్రతాధికారి మృతి



గాజా స్ట్రిప్‌లో భద్రతాధికారి అహ్మద్ జామ్లామ్‌ను ఇజ్రాయిల్ కుట్రపూరితంగా హత్య చేసినట్లు హమాస్ నేతృత్వంలోని అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ ధృవీకరించింది. భద్రతాధికారి హత్యపై ఒక ప్రకటనను విడుదల చేసింది. ఇజ్రాయిల్ నిఘా వర్గాలు ముందస్తుగా కుట్రపన్ని చేసిన హత్యగా ఈ దాడిని అభివర్ణించింది. దీంతో కాల్పుల విరమణ ఉల్లంఘనల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది.


ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపింది.ఇజ్రాయిల్ నిఘా సంస్థల ప్రత్యక్ష పర్యవేక్షణ కింద పనిచేసే ఏజెంట్లు ఈ ఆపరేషన్‌ను నిర్వహించారని, ఇది ఉద్దేశపూర్వకంగా, ముందస్తుగా కుట్రపన్ని చేసిన హత్యగా ఆ ప్రకటనలో పేర్కొంది. అహ్మద్ జామ్లామ్ మృతదేహాన్ని అల్–అక్సా అమరవీరుల ఆస్పత్రికి తరలించినట్లు వైద్య వర్గాలు నిర్ధారించాయి.

ఇజ్రాయిల్ ప్రభుత్వం రాజకీయ, భద్రతా ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని హత్య చేయడం ద్వారా గాజాను అస్థిర పరిచే వ్యూహాన్ని అనుసరిస్తోందని పాలస్తీనా అధికారులు చేసిన ప్రకటనను అల్–మఘాజీలో జరిగిన ఈ ఘటన బలపరుస్తోంది.

ఇజ్రాయిల్ డ్రోన్ దాడిలో హమాస్ సీనియర్ కమాండర్, సాయుధ విభాగ అధ్యక్షుడు రయీద్ సయీద్ సహా మరో నలుగురు మరణించిన ఒక రోజు తర్వాత ఈ హత్య జరిగింది.

### ఎప్‌స్టీన్ 'సూపర్ హ్యూమన్' కల..

## బేబీ రాంచ్ వెనుక ఉన్న నమ్మలేని నిజాలు



ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సెక్స్ ట్రాఫికర్ జెఫ్రీ ఎప్‌స్టీన్ కేవలం నేరాలకు మాత్రమే పరిమితం కాకుండా, వికృతమైన శాస్త్రీయ ఆలోచనలతో ఒక సొంత సామ్రాజ్యాన్ని నిర్మించాలని భావించినట్లు తెలుస్తోంది.తన సొంత ఆజెంను ఉపయోగించి అసాధారణమైన మేధస్సు కలిగిన పిల్లలను సృష్టించాలని, తద్వారా ఒక 'సూపర్ హ్యూమన్ రేస్' (అత్యున్నత మానవ జాతి)ను పుట్టించాలని అతను కలలు కన్నట్లు న్యూయార్క్ టైమ్స్ నివేదిక వెల్లడించింది. ఈ క్రమంలోనే అతను తన సంపదను ఉపయోగించి అనేకమంది శాస్త్రవేత్తలతో సంప్రదింపులు జరిపి, తన వింత కోరికలను నెరవేర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాడు. న్యూమెక్సికోలో ఎప్‌స్టీన్‌కు ఉన్న భారీ పశువుల పాక కేవలం ఒక విలాసవంతమైన భవనం మాత్రమే కాదని, అది ఒక రహస్య ప్రయోగశాలగా మార్చాలని అతను ప్రయత్నించినట్లు సమాచారం. అక్కడ అనేకమంది మహిళలకు తన ఆజెం ద్వారా గర్భం దాల్చేలా చేసి, ఒకేసారి వందలాది మంది పిల్లలను కనాలని అతను పథకం వేశాడు. ఈ ప్రదేశాన్ని అక్కడ పనిచేసే వారు మరియు సన్నిహితులు 'బేబీ రాంచ్' అని పిలిచేవారంటే, అతని ఆలోచనలు ఎంతటి తీవ్ర స్థాయిలో ఉండేవో అర్థం చేసుకోవచ్చు. మానవ పరిణామాన్ని తన చేతుల్లోకి తీసుకోవాలనే అతని అహంకారం ఈ చర్యల వెనుక స్పష్టంగా కనిపిస్తుంది. ఈ వింత ప్రయోగాల కోసం ఎప్‌స్టీన్ అత్యున్నత స్థాయి శాస్త్రవేత్తలను, మేధావులను తన దారిలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నించాడు. కృత్రిమ గర్భధారణ మరియు జన్యు మార్పిడి వంటి అంశాలపై అతను నిరంతరం చర్చలు జరిపేవాడని, తన వారసత్వాన్ని ఒక ప్రత్యేక జాతిగా మార్చాలనేది అతని అంతిమ లక్ష్యమని తెలుస్తోంది. మరణానికి ముందు కూడా అతను తన ఆజెం భద్రపరచడం మరియు దాని ద్వారా భవిష్యత్తు తరాలను సృష్టించడం గురించి వింత కోరికలను వెలిబుచ్చినట్లు విచారణ లో వెల్లడైంది. సైన్స్ మరియు టెక్నాలజీని తన స్వార్థం కోసం ఎలా వాడుకోవాలని చూశాడో ఈ ఉదంతం నిరూపిస్తోంది. అధికారం, ధనం ఉంటే ప్రకృతి నియమాలను కూడా మార్చ వచ్చని భావించిన ఎప్‌స్టీన్ ఉదంతం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

## ఇజ్రాయిల్ చర్యలు శాంతికి విఘాతం



కాల్పుల విమరణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ ఇజ్రాయిల్ పదేపదే దాడులకు పాల్పడుతుండటం గాజా ప్రాంతంలో శాంతి ప్రయత్నాలకు తీవ్ర విఘాతం కలిగిస్తోందని హమాస్ తరపున శాంతి చర్చల్లో పాల్గన్న ప్రధాన సంధానకర్త (ఛీఫ్ నెగోషియేటర్) ఖలీల్ అల్ హయ్యా అన్నారు. ఈ నెల 13న హమాస్ కమాండర్లను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో సీనియర్ కమాండర్ రయీద్ సయీద్ హత్యకు గురైనట్లు ఖలీల్ ధ్రువీకరించారు. ఈ ఘటనపై నాడు ఆయన ఒక టివి ప్రతినిధితో మాట్లాడుతూ అమెరికా మధ్యవర్తిత్వంతో గాజాలో కాల్పుల విరమణ ఒప్పదం అమల్లోకి వచ్చిన తర్వాత హమాస్ అగ్రశ్రేణి నాయకులను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ జరిపిన తొలిదాడి ఇదేనని ఆయన పేర్కొన్నారు.

ఇజ్రాయిల్ పదేపదే కాల్పుల విరమణను ఉల్లంఘించి ఇలా దాడులకు తెగించడం శాంతి ప్రక్రియకు తీవ్ర విఘాతం కల్గిస్తోందని తెలిపారు. కాల్పుల విరమణ ఒప్పందానికి హామీదారుగా ఉన్న అమెరికా ప్రభుత్వ యంత్రాంగం, ఆ దేశ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ తక్షణమే జోక్యం చేసుకొని ఇజ్రాయిల్ కాల్పుల విరమణకు కట్టుబడివుండేలా చర్యలు తీసుకోవాలని ఖలీల్ డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్ హత్య చేసిన సయీద్ ..హమాస్‌లో అత్యంత కీలక నేత. సాయుధ దళానికి అధిపతిగా ఉన్న ఐజ్ ఎల్దీన్ అల్ హదద్ తర్వాతి నేతగా సయీద్‌కు పేరుంది. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ స్టెబిలైజేషన్ ఫోర్స్ (ఐఎస్ఎఫ్) ఏర్పాటుపైనా హయ్యా స్పందించారు. ఐఎస్ఎఫ్ బలగాలు కేవలం కాల్పుల విరమణ ఒప్పందం అమలయ్యేలా చూడడానికి, గాజా సరిహద్దుల వెంబడి ఇరు పక్షాలను వేరు చేయడానికి మాత్రమే పరిమితం కావాలన్నారు. అంతేగానీ గాజా స్ట్రిప్‌లో ఐఎస్ఎఫ్‌కు ఎటువంటి పాత్ర ఉండరాదని, అంతర్గత వ్యవహారాల్లో ఏపాటి జోక్యం కూడా చేసుకోరాదని హయ్యా పేర్కొన్నారు.

# ఆన్‌లైన్ మోసాల బాధితులకు రూ. 25,000 పరిహారం



ఈసారి ద్రవ్య పరపతి విధాన కమిటీసమావేశంలో ఆర్‌బీఐ కీలక ప్రతిపాదన చేసింది. చిన్న మొత్తంలో జరిగే మోసపూరిత లావాదేవీలలో నష్టపోయిన వినియోగదారులకు రూ. 25,000 వరకు పరిహారం అందించడానికి భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్‌ను ప్రతిపాదిస్తుందని గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. వినియోగదారుల రక్షణ, డిజిటల్ చెల్లింపుల భద్రతను పెంచడానికి ఆర్‌బీఐ తీసుకున్న అనేక చర్యల్లో ఇది భాగం. దీనికి సంబంధించి మార్గదర్శకాలను త్వరలో జారీ చేస్తామని గవర్నర్ స్పష్టం చేశారు. ఈ పరిహార ప్రయోజనం జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే వస్తుందని, ప్రతి సంవత్సరం కాదు. వినియోగదారులు అప్రమత్తంగా ఉండటానికి, పదే పదే తప్పులు చేయకుండా నిలువరించడానికే ఈ పరిమితిని నిర్ణయించారు. చెల్లించాల్సిన మొత్తం నష్టంలో 85 శాతం లేదా రూ. 25,000, ఈ రెండింటిలో ఏది తక్కువ అయితే అదిగా లెక్కిస్తారు. ఉదాహరణకు నష్టం రూ. 50,000 అయితే, 85% అంటే రూ. 42,500 అవుతుంది. కానీ ఆర్‌బీఐ రూ. 25,000 మాత్రమే చెల్లిస్తుంది. అదే, నష్టం రూ. 20,000 అయితే, 85 శాతం అంటే రూ. 17,000, కాబట్టి పరిహారం రూ. 17,000 ఇస్తారు. ఆర్‌బీఐ డేటా ప్రకారం, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 29,080 మోసాలు, రూ. 1,457 కోట్ల నష్టాలు నమోదయ్యాయి. ఆ తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరంలో కార్డ్, ఇంటర్నెట్ ఆధారిత లావాదేవీలకు సంబంధించిన 13,469 మోసాల కేసులు నమోదయ్యాయని, వీటి వల్ల రూ. 520 కోట్ల నష్టం వాటిల్లిందని బ్యాంకులు నివేదించాయి. అలాగే, బ్యాంకులు కస్టమర్లకు అవసరంలేని, పూర్తి సమాచారం ఇవ్వకుండా రుణాలివ్వడం, రుణాల రికవరీ, అప్పులను వసూలు చేయడానికి ఏజెంట్ల వినియోగంపై మార్గదర్శకాలను జారీ చేస్తామని ఆర్‌బీఐ పేర్కొంది.

## ఎంఎస్ఎంఇ రంగానికి సువర్ణావకాశం



భారత్ అమెరికా దేశాల మధ్య కుదిరిన చారిత్రాత్మక ఒప్పందానికి సంబంధించిన అధికారిక ముసాయిదా విడుదలైంది. దీంతో ఇరు దేశాల నేతలు ఈ చారిత్రక ఒప్పందం పై హర్షం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా ప్రకటనలు విడుదల చేస్తున్నారు.అయితే ఈ ఒప్పందం వల్ల ఎవరికి లాభం, ఎవరికి నష్టం అనే క్లారిటీ ఇప్పుడిప్పుడే వస్తుంది. భారత్, అమెరికాల ఒప్పందం కారణంగా.. భారతీయ ఎగుమతిదారులకు సుమారు 30 ట్రిలియన్ డాలర్ల అమెరికా మార్కెట్ అందుబాటులోకి రానున్నట్లు మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. ఇందులో ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వ్యవస్థాపకులు మరియు స్టార్టప్ ఆవిష్కర్తలు
తమ ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేయడానికి భారీ అవకాశాలు లభిస్తాయి. అమెరికా తన దిగుమతి సుంకాలను 18 శాతానికి తగ్గించడం వల్ల టెక్స్‌టైల్స్, లెదర్, ఫుట్‌వేర్, ప్లాస్టిక్, హ్యాండీక్రాఫ్ట్స్ వంటి రంగాలకు చెందిన తయారీదారులు అంతర్జాతీయ విపణిలో గొప్ప లాభాలను పొందే అవకాశం ఉంది.

తాజా పరిణామాలతో ఎవరికి లాభం ఎవరికి నష్టం అనే విషయాలను ఇక్కడ చూద్దాం. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం కేవలం ఆర్థిక వృద్ధికే పరిమితం కాకుండా, దేశంలో లక్షలాది కొత్త ఉద్యోగాల సృష్టికి మార్గం సుగమం చేస్తుంది. ఎగుమతులు పెరగడం వల్ల తయారీ, సేవా రంగాల్లో నూతన అవకాశాలు లభిస్తాయి, ఇవి ప్రధానంగా యువత, మహిళా కార్మికులకు ఎంతో మేలు చేస్తాయి. దీనివల్ల దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు పెరిగి, మధ్యతరగతి, గ్రామీణ కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని అంచనా వేయబడింది. ఈ ఒప్పందం కారణంగా భారత్ రైతులు, వ్యవసాయ రంగానికి నష్టం కలిగే అవకాశం ఉందని మొదట అనే విమర్శలు వచ్చాయి. అయితే దేశీయ వ్యవసాయ రంగంపై ప్రభావం చూపకుండా కేంద్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంది. భారత్ తన రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, సున్నితమైన వ్యవసాయ, పాడి ఉత్పత్తులైన వరి, గోధుమ, మొక్కజొన్న, పాలు, చీజ్, పౌల్ట్రీ వంటి వాటిని ఈ ఒప్పందం పరిధిలోకి రాకుండా పూర్తి రక్షణ కల్పించింది. దీనివల్ల అమెరికా నుంచి వచ్చే చౌకైన అగ్రి-ఉత్పత్తుల వల్ల మన రైతులు నష్టపోయే ప్రమాదం లేకుండా ప్రభుత్వం జాగ్రత్త పడింది. ఈ ఒప్పందం కారణంగా అమెరికా నుంచి అనే వస్తువులు భారత్‌లోకి దిగుమతి అవుతాయి. దీంతో భారతీయ కంపెనీలు అమెరికా నుంచి వచ్చే నాణ్యమైన ఉత్పత్తులతో పోటీ పడాల్సి ఉంటుంది.

అమెరికా కూడా పరస్పర ప్రాతిపదికన కొన్ని రాయితీలను పొందుతుంది కాబట్టి, మన దేశీయ మార్కెట్లోకి వచ్చే అమెరికా వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉంది. ఇది భారతీయ వినియోగదారులకు లాభం చేకూర్చినప్పటికీ, దేశీయ తయారీదారులు తమ నాణ్యతను పెంచుకుని పోటీని పెట్టుకోవాల్సిన సవాలును ఎదుర్కొంటారు. ముఖ్యంగా విమాన విడిభాగాలు, జెనరిక్ ఫార్మా రంగాలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మెరుగు పడాల్సి ఉంటుంది.

## ఎస్‌బిఐ వినియోగదారులకు ఇక నుంచి ఛార్జీల మోతే!



దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఖాతాదారులకు షాకిచ్చింది. ఇప్పటి వరకు ఆన్‌లైన్ ద్వారా ఉచితంగా అందుబాటులో ఉన్న ఐఎంపీఎస్ (ఎఓఖూ) నగదు బదిలీ సేవలపై సర్వీస్ ఛార్జీలు వసూలు చేయాలని నిర్ణయించింది. ఈ కొత్త నిబంధనలు 2026, ఫిబ్రవరి 15 నుంచి అమలులోకి రానున్నాయి. అయితే, సాధారణంగా అత్యవసర నగదు బదిలీల కోసం వినియోగించే ఎఓఖూ సేవలపై బ్యాంక్ పరిమితులను విధించింది. దీని ప్రకారం.. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ మరియు యోనో యాప్ ద్వారా చేసే లావాదేవీలకు ఈ ఛార్జీలు వర్తిస్తాయి. బ్యాంక్ వెల్లడించిన వివరాల ప్రకారం.. రూ. 25,000 వరకు ఎటువంటి ఛార్జీలు ఉండవు. రూ.25,001 నుంచి రూ.1,00,000 వరకు రూ.2 ప్లస్ జీఎస్‌టీ, రూ.1,00,001 నుంచి రూ. 2,00,000 వరకు రూ.6 ప్లస్ జీఎస్‌టీ, రూ.2,00,001 నుంచి రూ.5,00,000 వరకు రూ.10 ప్లస్ జీఎస్‌టీ చార్జ చయనున్నారు. కాగా, రూ.25 వేల లోపు చేసే లావాదేవీలపై ఎటువంటి ఛార్జీలు విధించకపోవడం సామాన్య వినియోగదారులకు కొంత ఉపశమనం కలిగించే అంశం. నేరుగా బ్యాంకు బ్రాంచ్‌కు వెళ్లి చేసే ఎఓఖూ ఛార్జీలలో ఎటువంటి మార్పు లేదు. అవి పాత పద్ధతిలోనే రూ.2 నుంచి రూ.20 వరకు కొనసాగుతాయి.

## కిమ్స్ ఆదాయం రూ. 1,003 కోట్లు

కృష్ణా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబరు త్రైమాసికంలో తొలిసారిగా రూ.1,000 కోట్ల ఆదాయ మైలురాయిని అధిగమించింది. సమీక్షా త్రైమాసిక ఆదాయం రూ.1,003 కోట్లుగా నమోదైంది. 2024-25 ఇదే కాల ఆదాయం రూ.790 కోట్ల కంటే, ఇది 27% అధికం. ఇదే సమయంలో సంస్థ నికర లాభం మాత్రం రూ.93 కోట్ల నుంచి రూ.52 కోట్లకు పరిమితమైంది. కొత్తగా ప్రారంభించిన బెంగళూరు, థానే యూనిట్ల నిర్వహణ ఖర్చులు పెరగడమే ఇందుకు కారణమని సంస్థ వివరించింది. చికిత్స కోసం వచ్చే రోగుల సంఖ్య పెరిగిందని, ఒక్కో పడక ద్వారా వచ్చే సగటు ఆదాయం గత ఏడాదితో పోలిస్తే 20.5% వృద్ధితో రూ.46,341కి చేరుకుందని పేర్కొంది. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్రల్లోని 25 ఆసుపత్రుల్లో సంస్థకు 7,100 పడకల సామర్థ్యం ఉంది. వివిధ దశల్లో ఉన్న కొత్త ఆసుపత్రుల ద్వారా, పడకల సామర్థ్యం 9,100కు చేరుతుందని కిమ్స్ సీఎండీ బి.భాస్కర రావు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరాన్ని మరింత వృద్ధితో ముగిస్తామన్న విశ్వాసం ఉందన్నారు.

## ఏఐ వెల్‌నెస్ కోచ్‌లతో మారనున్న మీ లైఫ్ స్టైల్!



నేటి సమాజం పెరుగుతున్న టెక్నాలజీతో ఎంత వేగంగా మారుతుందో చెప్పడానికి మన చేతుల్లో ఉండే స్మార్ట్ పరికరాలో ప్రధాన ఉదాహరణ. ఒకప్పుడు కేవలం ఫోన్ కాల్స్, మెసేజ్‌లకే పరిమితమైన స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఇప్పుడు మన ప్రాణాలను కాపాడే 'లైఫ్ గార్డ్స్'గా మారుతున్నాయి. ప్రస్తుతం ప్రపంచంలో ఆరోగ్యంగా ఉండటానికి.. మనం ఏం తినాలి? ఎంతసేపు పడుకోవాలి? చివరికి మనం ఎప్పుడు నీళ్లు తాగాలో కూడా ఇప్పుడు ఒక 'చిప్', 'ఏఐ అల్గారిథం' నిర్ణయిస్తుంది. 2026లో లైఫ్ స్టైల్ విభాగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్న "ఏఐ వెల్‌నెస్ కోచింగ్" గురించి ఇక్కడ తెలుసుకుందాం. పాత కాలంలో మనకు ఆరోగ్యం బాలేకపోతే డాక్టరు దగ్గరికో, ఫిట్‌నెస్ కోసం యోగా గురువు, జిమ్ ట్రైనర్ దగ్గరికో వెళ్లేవాళ్లం. కానీ ఇప్పుడు ఆ అవసరం లేకుండానే మన చేతికి ఉన్న స్మార్ట్ రింగ్, స్మార్ట్ వాచ్ మన శరీరంలోని ప్రతి కదలికలను గమనిస్తోంది. ఇవి కేవలం అడుగులను లెక్కించడమే కాకుండా, రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను, గుండె వేగంలోని హెచ్చుతగ్గులను, నిద్ర నాణ్యతను సెకన్ల వ్యవధిలో విశ్లేషిస్తున్నాయి. ఈ డేటాను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి, మన శరీర తత్వానికి తగ్గట్టుగా పర్సనలైజ్డ్ సూచనలను అందిస్తున్నాయి. అభివృద్ధి తో పోటీ పడుతున్న ఈ సమయంలో మనం తీసుకునే ఆహారం, మనపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఈ క్రమంలో ప్రతి ఒక్కరి శరీర మెటబాలిజం ఒకేలా ఉండదు. అందుకే అందరికీ ఒకే రకమైన డైట్ ప్లాన్ పని చేయదు. ఏఐ కోచ్‌లు మీ శరీరంలోని షుగర్ లెవల్స్, క్యాలరీ బర్నింగ్ రేటును బట్టి, మీకు ఆ రోజూ ఏ ఆహారం అవసరమో సూచిస్తాయి. ఉదాహరణకు, మీరు వ్యాయామం చేసిన తర్వాత ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోమని, రక్తంలో షుగర్ పెరిగితే కార్బోహైడ్రేట్లు తగ్గించమని ఇవి మనకు సలహాలు అందిస్తాయి. పోటీ ప్రపంచంలో పని ఒత్తిడి, ఆర్థిక, కుటుంబ కారణాల వల్ల ఎంతో మంది మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇది నేటి తరం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య గా మిగిలిపోయింది.

ఈ డేటాను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి, మన శరీర తత్వానికి తగ్గట్టుగా పర్సనలైజ్డ్ సూచనలను అందిస్తున్నాయి. అభివృద్ధి తో పోటీ పడుతున్న ఈ సమయంలో మనం తీసుకునే ఆహారం, మనపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఈ క్రమంలో ప్రతి ఒక్కరి శరీర మెటబాలిజం ఒకేలా ఉండదు. మీరు ఎప్పుడు ఆందోళనకు గురవుతున్నారో మీ నాడి వేగాన్ని బట్టి ఏఐ గుర్తిస్తుంది. వెంటనే మీ ఫోన్‌లో ఒక చిన్న మెడిటేషన్ సెషన్, ప్రశాంతంగా ఊపిరి పీల్చుకునే ఎక్సర్‌సైజ్ చేయమని రిమైండర్లు పంపుతుంది. తద్వారా తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురి కాకముందే మిమ్మల్ని అలర్ట్ ఇది చేస్తుంది.

## పిఎఫ్‌సి చేతికి ఆర్ఇసి..

దేశీయ విద్యుత్ రంగ ఫైనాన్సింగ్ రంగంలో భారీ విలీనం చోటు చేసుకుంది. ప్రభుత్వ రంగ దిగ్గజం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఇసి)లో ప్రభుత్వానికి ఉన్న 52.63 శాతం వాటాను పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఆర్ఎఫ్‌సి) కొనుగోలు చేసింది. దీనితో ఆర్ఇసి ఇప్పుడు పిఎఫ్‌సికి అనుబంధ సంస్థగా మారింది. జరిగిన బోర్డు సమావేశంలో ఈ కొనుగోలుకు ఆమోదం తెలపడమే కాకుండా, భవిష్యత్తులో ఈ రెండు సంస్థల పూర్తిస్థాయి విలీనానికి కూడా సూత్రప్రాయంగా అంగీకారం లభించింది.

రెండు సంస్థల విలీనం ద్వారా రుణ పంపిణీ సామర్థ్యం పెరిగి, గ్రీన్ హైడ్రోజన్, ఇవి బ్యాటరీ స్టోరేజ్, మెట్రో రైలు వంటి భారీ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం మరింత సులభతరం కానుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నిర్ణయంతో కేంద్రానికి భారీ ఆదాయం సమకూరనుంది. ఇది ఒక రకంగా పెట్టుబడుల ఉపసంహరణే కావడం గమనార్హం. మరోవైపు దీనిపై ఇరు సంస్థల ఉద్యోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విలీనం ద్వారా విద్యుత్ ఫైనాన్స్ రంగంలో పోటితత్వం లోపించే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. ఉద్యోగాలు తగ్గుతాయని హెచ్చరిస్తున్నారు.

## భారత్‌లో డ్రీమ్‌లైనర్‌లకు మంచి భవిష్యత్తు!



ఒకేసారి 200-300 మంది ప్రయాణికులను, నాన్‌స్టాప్‌గా 15,000 కిలోమీటర్ల దూరంలోని ప్రాంతాలకు చేరవేయగలిగే పెద్ద విమానం డ్రీమ్‌లైనర్ (బోయింగ్ 787) లకు భారత్‌లో మంచి భవిష్యత్ ఉందని,రాబోయే రోజుల్లో మరిన్ని ఆర్డర్లు వచ్చే అవకాశం ఉందని అమెరికావిమాన తయారీ సంస్థ బోయింగ్ అంచనా వేసింది.

సమీప భవిష్యత్తులో కంపెనీ మంచి వృద్ధి సాధించనుందని బోయింగ్ ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు సలీల్ గుప్తే తెలిపారు. భారత్-అమెరికా మధ్య టారిఫ్ ఉద్రిక్తతలు కొనసాగుతున్నా..

భారత ఏరోస్పేస్ రంగ పారిశ్రామికీకరణ లక్ష్యంగా ఇరు దేశాలు ముందుకు వెళ్తున్నాయని అన్నారు. స్వల్పకాలిక సవాళ్లలో కొన్నింటిని అధిగమిస్తామనే ధీమాను సలీల్ వ్యక్తం చేశారు.

గత ఏడాది జూన్‌లో అహ్మదాబాద్ నుంచి లండన్‌కు వెళ్తున్న ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం ప్రమాదానికి గురై, వందల మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) దర్యాప్తు జరుపుతోందని, త్వరలోనే నివేదిక వెలువడచ్చని పేర్కొన్నారు. బోయింగ్ 787 విమానాలను మనదేశంలో ఎయిరిండియా సొంతంగా నిర్వహిస్తోంది.

ఎయిరిండియా చేతిలో మొత్తం 33 డ్రీమ్‌లైనర్‌లు ఉన్నాయి. ఇందులో 26 సంస్థకు చెందిన బీ787-8 మోడళ్లు కాగా, విస్తారా నుంచి ఆరు బీ787-9 విమానాలు, ఒక కొత్త విమానం ఉన్నాయి. 2022 జనవరిలో ఎయిరిండియా ప్రైవేటీకరణ జరిగిన తర్వాత, వచ్చేనెల 1న సరికొత్త డ్రీమ్‌లైనర్ వాణిజ్య కార్యకలాపాలను ఎయిరిండియా ప్రారంభించనుంది. నార్స్ అట్లాంటిక్ ఎయిర్‌వేస్ నుంచి లీజుకు తీసుకున్న కొన్ని డ్రీమ్‌లైనర్‌లను ఇండిగో నిర్వహిస్తోంది.

# అరటి పండును అలుసుగా చూడొద్దు..!



అరటిపండ్లలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె సమస్యలను తగ్గిస్తుంది.
అరటిపండులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. కాబట్టి దీనిని తినడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. దీనితో పాటు, అరటిపండులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది కీళ్లను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అరటిపండు తినడం వల్ల శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. ఆకలి నియంత్రణలో ఉండటంతో బరువు పెరగదు. పొటాషియం అధికంగా ఉండి గుండె ఆరోగ్యానికి మంచిది. మనసు హాయిగా ఉండేలా సీరోటోనిన్ పెరుగుతుంది.
కండరాలకు అవసరమైన పోషకాలు లభిస్తాయి. రోజూ అరటిపండు తినడం పూర్తిగా ఆరోగ్యానికి మంచిది. అనేక పోషకాలతో నిండిన అరటిపండు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఖాళీ కడుపుతో ఒక అరటిపండు తినడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో మీకు తెలుసా? నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఖాళీ కడుపుతో ఒక అరటిపండు తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటిపండులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అరటిపండ్లలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె సమస్యలను తగ్గిస్తుంది. అరటిపండులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. కాబట్టి దీనిని తినడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. దీనితో పాటు, అరటిపండులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది కీళ్లను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అరటిపండులోని ఫైబర్, చక్కెర రక్తంలో కలిసే ప్రక్రియను నెమ్మదిస్తుంది. దీని ద్వారా ఆరోగ్యకరమైన రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. అరటిపండ్లలో పొటాషియం, మెగ్నీషియం అనే రెండు ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. పొటాషియం శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. దీర్ఘకాలంలో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

## ఒక్క రోజు పళ్లు తోముకోకపోతే ఇంత డేంజరా



పళ్లు తోముకోకపోవడం కేవలం దంత సమస్యలే కాదు..ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. నోటిలోని బ్యాక్టీరియా గుండె జబ్బులు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, నోటి క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్యాలకు కారణమవుతుంది. రోజుకు ఒక్కసారి పళ్లు తోముకోకపోవడం కూడా ప్రమాదకరం. మీ మొత్తం శరీర ఆరోగ్యం కోసం రోజూ రెండుసార్లు బ్రష్ చేయడం తప్పనిసరి. చలికాలంలో చల్లటి నీళ్లకు భయపడి చాలా మంది పళ్లు తోముకోవడానికి బద్ధకిస్తారు. ఒక రోజు తోముకోకపోతే ఏమవుతుందిలే అని అనుకుంటారు. కానీ ఈ చిన్న అలవాటు ప్రాణాపాయానికి కూడా దారితీసే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు, అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ప్రకారం.. మీరు తిన్న 20 నిమిషాల్లోనే నోటిలోని బ్యాక్టీరియా చక్కెర, స్టార్చ్‌ను ఆమ్లంగా మారుస్తుంది. ఈ ఆమ్లం దంతాల బయటి పొర అయిన ఎనామిల్‌ను దెబ్బతీయడం ప్రారంభిస్తుంది. తిన్న 4-6 గంటల తర్వాత దంతాలపై ప్లేక్ అనే జిగట పొర ఏర్పడటం మొదలవుతుంది. 12 గంటల తర్వాత ఈ ప్లేక్ గట్టిపడి టార్టార్‌గా మారుతుంది. 24 గంటల తర్వాత చిగుళ్ళు ఉబ్బడం, రక్తస్రావం కావడం, నోటి నుండి దుర్వాసన రావడం ప్రారంభమవుతుంది. ఎయిమ్స్‌కి చెందిన దంతవైద్యుల అభిప్రాయం ప్రకారం.. మీరు ఒక రోజు పళ్లు తోముకోకపోతే మీ నోటిలో ఒక మిలియన్ బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంది. పళ్లు తోముకోకుండా ఈ అలవాటును కొనసాగించడం అనేది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు, చివరికి మరణానికి కూడా దారితీయవచ్చు.
మరణ ప్రమాదం పెరుగుదల: లాన్సెట్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం.. రోజూ పళ్లు తోముకోని వ్యక్తులకు మరణ ప్రమాదం 25 శాతం పెరుగుతుంది. గుండె జబ్బుల ముప్పు: మీరు ఒక సంవత్సరం పాటు పళ్లు తోముకోకపోతే మీ గుండె జబ్బుల ప్రమాదం మూడు రెట్లు పెరుగుతుంది. నోటిలోని బ్యాక్టీరియా రక్తప్రవాహంలోకి ప్రవేశించి ధమనులలో వాపును కలిగిస్తుంది. ఇది గుండె సమస్యలకు దారితీస్తుంది. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు: ఇదే బ్యాక్టీరియా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, న్యుమోనియాకు కూడా కారణమవుతుంది. నోటి క్యాన్సర్: పొగాకు వాడకపోయినా, పళ్లు తోముకోని వారికి నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దంత క్షయం: ఒక సంవత్సరం పాటు పళ్లు తోముకోకపోతే దంతాలు పూర్తిగా కుళ్ళిపోయి, కుహరాలు, చీము, విపరీతమైన నొప్పికి దారితీస్తాయి. ఇది చిగుళ్ల వ్యాధికి కారణమై, దంతాలు వదులై ఊడిపోయే ప్రమాదం ఉంది.

## స్నానం మానేస్తే ఏం జరుగుతుంది..?

చలికాలంలో స్నానం మానేయాలా? చల్లని వాతావరణం వల్ల చాలామంది స్నానం చేయలేకపోతున్నారు. స్నానం చేయకపోతే అలర్జీలు, దుర్వాసన వస్తాయని కొందరు, అతిగా చేస్తే సహజ నూనెలు పోయి చర్మం పొడిబారుతుందని నిపుణులు చెబుతున్నారు. స్నానం మానేస్తే ఆయుష్షు పెరుగుతుందనే వాదన జంతువులపై చేసిన పరిశోధనలే కానీ, మానవులకు వర్తించదని స్పష్టం చేశారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యం. చలికాలం స్నానం చేయడానికి చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. చల్లటి గాలులు, శీతల వాతావరణం కారణంగా నీళ్లు ముట్టుకోవాలంటేనే వణుకు పుడుతుంది. అందుకే స్నానం చేయాలంటే చాలా మందికి భయం. వేడి నీటితో స్నానం చేసినా చలి ఎక్కువ అవుతుంది. అయితే, స్నానం చేయకపోతే ఏం జరుగుతుంది..? చెమట శరీరంపై అలాగే పేరుకుంటుంది. ఇది రానురాను అలర్జీలకు దారితీస్తుంది. శరీరం నుంచి దుర్వాసన వస్తుంది. అందుకే తప్పనిసరిగా స్నానం చేయడమే మంచిది. అయితే, ప్రత్యేకంగా శరీరాన్ని తరచూ కడుగుతూ స్నానం చేయడం వల్ల బయట నుంచి వచ్చే జీవాణువులకు నిరోధకంగా పనిచేసే సహజ నూనె తగ్గిపోతుందని మరికొందరు నిపుణులు చెబుతున్నారు. పైగా చలికాలంలో చర్మం మరింత పొడిబారే అవకాశం ఉంటుందని అంటున్నారు. అయితే.. చలికాలంలో స్నానం మానేస్తే ఆయుష్షు పెరుగుతుందని చెబుతూ ఓ పరిశోధన వార్త గతంలో సోషల్ మీడియాలో వైరల్ మారింది. దీని ప్రకారం శరీర ఉష్ణోగ్రత తగ్గితే జీవక్రియ నెమ్మదిస్తుందని, ఆక్సీకరణ ఒత్తిడి తక్కువ అవుతుందని చెబుతున్నారు. దీని వల్ల వృద్ధాప్యం ఆలస్యం అవుతుందని కొన్ని ప్రయోగాలు సూచించాయి. కానీ.. ఇందులో నిజం లేదంటున్నారు నిపుణులు.. ఈ పరిశోధనలన్నీ జంతువులపై చేసిన అధ్యయనలు మాత్రమే అంటున్నారు.




చలికాలం స్నానం చేయడానికి చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. చల్లటి గాలులు, శీతల వాతావరణం కారణంగా నీళ్లు ముట్టుకోవాలంటేనే వణుకు పుడుతుంది. అందుకే స్నానం చేయాలంటే చాలా మందికి భయం. వేడి నీటితో స్నానం చేసినా చలి ఎక్కువ అవుతుంది. అయితే, స్నానం చేయకపోతే ఏం జరుగుతుంది..? చెమట శరీరంపై అలాగే పేరుకుంటుంది. ఇది రానురాను అలర్జీలకు దారితీస్తుంది. శరీరం నుంచి దుర్వాసన వస్తుంది. అందుకే తప్పనిసరిగా స్నానం చేయడమే మంచిది. అయితే, ప్రత్యేకంగా శరీరాన్ని తరచూ కడుగుతూ స్నానం చేయడం వల్ల బయట నుంచి వచ్చే జీవాణువులకు నిరోధకంగా పనిచేసే సహజ నూనె తగ్గిపోతుందని మరికొందరు నిపుణులు చెబుతున్నారు. పైగా చలికాలంలో చర్మం మరింత పొడిబారే అవకాశం ఉంటుందని అంటున్నారు.మానవులపై ఇదే ప్రభావం ఉంటుందని ఇంకా ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లేవని స్పష్టం చేశారు. అయితే అతిగా స్నానం చేయడం వల్ల చర్మంలోని సూక్ష్మజీవులు దెబ్బతింటాయని సహజ రక్షణ, కానీ పూర్తిగా స్నానం చేయకపోవడం పరిశుభ్రత సమస్యలు ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందని తెలిపారు.

## మెంతులు.. ఆరోగ్యానికి అద్భుతం కానీ!



మెంతులు తెలుగు ఇంటి వంటల్లో దాదాపు తప్పనిసరి పదార్థం. జీర్ణక్రియ మెరుగుపరచడం, రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడం, జుట్టు ఆరోగ్యం, చర్మ సౌందర్యం – ఇలా అనేక ఆయుర్వేద గుణాలకు ప్రసిద్ధి చెందిన ఈ చిన్న గింజలు రోజువారీ ఆహారంలో భాగమే. కానీ ఇటీవలి అధ్యయనాలు, నిపుణుల హెచ్చరికలు ఈ మెంతుల వాడకం గురించి కొత్త కోణాన్ని చూపుతున్నాయి. గర్భిణీ స్త్రీలు మెంతులను అధికంగా తీసుకుంటే గర్భస్థ శిశువుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మొదటి త్రైమాసంలో మెంతుల్లోని కొన్ని సమ్మేళనాలు గర్భాశయ సంకోచాలను ప్రేరేపించి అకాల గర్భస్రావం రిస్క్‌ను పెంచుతాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. అంతేకాదు, అతి తక్కువ సందర్భాలలో అరుదైన జన్యు వ్యాధి అయిన మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ బిడ్డకు వచ్చే ప్రమాదం కూడా లేదని అనిపించదు. ఇక రొమ్ము క్యాన్సర్ ఉన్న లేదా రిస్క్‌లో ఉన్న మహిళల విషయంలో మెంతులు మరింత జాగ్రత్త అవసరం చేస్తాయి. మెంతుల్లో ఫైటోఈస్ట్రోజెన్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి, ఇవి శరీరంలో ఈస్ట్రోజెన్ హార్మోన్‌ను అనుకరిస్తాయి.

## రోజుకు ఒకటి రెండు తింటే గుండెపోటుకు చెక్..!



ఇందులో పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, అలాగే వివిధ రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అయితే చాలా గింజలు సంతృప్త కొవ్వులను కలిగి ఉంటాయి. అందుకే వాల్‌నట్స్‌ను ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. వాల్‌నట్స్ తినడం వల్ల చాలా అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి.. వాల్‌నట్స్ అన్ని డ్రై ఫ్రూట్స్‌లో అత్యంత శక్తివంతమైనవిగా చెబుతుంటారు. వాల్‌నట్స్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండెపోటు, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించవచ్చని అనేక అధ్యయనాలు చూపిస్తున్నాయి. అందువల్ల శరీరాన్ని ఆరోగ్యంగా, బలంగా ఉంచడానికి డ్రై ఫ్రూట్స్‌ను ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు వైద్య నిపుణులు. వాల్‌నట్స్ ఆరోగ్యంపై ప్రభావం చాలా శక్తివంతమైనది. ప్రతి డ్రై ఫ్రూట్ దాని ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, వాల్‌నట్స్ వాటిలో అత్యంత శక్తివంతమైనవి. అలాగే ఆరోగ్యకరమైనవి. వాల్‌నట్స్‌లో పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, అలాగే వివిధ రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అయితే చాలా గింజలు సంతృప్త కొవ్వులను కలిగి ఉంటాయి. అందుకే వాల్‌నట్స్‌ను ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. వాల్‌నట్స్ తినడం వల్ల చాలా అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. మెదడు: వాల్‌నట్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మెదడు కణాల పెరుగుదలకు, న్యూరాన్‌ల మధ్య మెరుగైన జరిగే ప్రక్రియకు సహాయపడతాయి. వాల్‌నట్స్‌ను క్రమం తప్పకుండా తినడం వల్ల జ్ఞాపకశక్తితో పాటు ఆలోచన మెరుగుపడుతుంది.ఒత్తిడిని తగ్గిస్తుంది: ఒత్తిడితో బాధపడేవారికి వాల్‌నట్స్ తినడం చాలా ప్రయోజనకరం. వాల్‌నట్స్‌లో ట్రిప్టోఫాన్ అనే రసాయనం ఉంటుంది. ఇది స్థిరమైన మానసిక స్థితిని కాపాడుకోవడానికి సహాయపడే సెరోటోనిన్ అనే హార్మోన్‌ను పెంచే అమైనో ఆమ్లం. దీని ప్రకారం.. ప్రతిరోజూ వాల్‌నట్స్ తినడం వల్ల ఒత్తిడి, ఆందోళన, నిద్ర సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. గుండెకు మంచిది: వాల్‌నట్స్ తినడం గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. వాల్‌నట్స్‌లో పాలీఫెనాల్స్, ఫైబర్ ఉంటాయి. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వాల్‌నట్‌లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

# ఉప్పు, జామకాయ కలిపి తింటున్నారా?



జామ మీ రోగనిరోధక శక్తిని పెంచడం నుండి జీర్ణక్రియను మెరుగుపరచడం, మీ చర్మాన్ని మెరిసేలా చేయడం వరకు అనేక విధాలుగా మేలు చేస్తుంది. జామకాయలో ఆపిల్ కంటే 10 రెట్లు ఎక్కువ ప్రోటీన్, మూడు నారింజల కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. చాలా మంది ఆరోగ్యకరమైన జామకాయలను ఉప్పుతో తింటారు. విటమిన్ సి, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉన్న జామకాయ ప్రయోజనాలు దాని రుచిని మించి ఉంటాయి. దాని తీపి, ఉప్పగా ఉండే రుచితో జామ మీ రోగనిరోధక శక్తిని పెంచడం నుండి జీర్ణక్రియను మెరుగుపరచడం, మీ చర్మాన్ని మెరిసేలా చేయడం వరకు అనేక విధాలుగా మేలు చేస్తుంది. జామకాయలో ఆపిల్ కంటే 10 రెట్లు ఎక్కువ ప్రోటీన్, మూడు నారింజల కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. చాలా మంది ఆరోగ్యకరమైన జామకాయలను ఉప్పుతో తింటారు. ఇలా తినటం సరైనదేనా..? జామకాయను ఉప్పుతో ముఖ్యంగా నల్ల ఉప్పు, లేదా రాతి ఉప్పుతో కలిపి తినడం వల్ల దాని ప్రయోజనాలు పెరుగుతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అదనపు విటమిన్ సిని అందిస్తుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. ఉప్పు జామ రుచిని పెంచడమే కాకుండా ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేస్తుంది. అయితే, మీకు అధిక రక్తపోటు ఉంటే, తక్కువ ఉప్పును వాడండి. జామకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది నల్ల ఉప్పుతో కలిపితే మలబద్ధకం, ఆమ్లత్వం, ఉబ్బరం నుండి ఉపశమనం కలిగిస్తుంది.

## ఖర్జూరం, పాలు 15రోజులు తాగండి చాలు.. ఈ సమస్యలకి దూరంగా ఉండండి..!




మీరు ఆరోగ్యకరమైన శరీరాన్ని కాపాడుకోవాలనుకుంటే, సాదా పాలకు బదులుగా ఖర్జూరంతో మరిగించిన పాలు తాగడం అలవాటుగా చేసుకోండి.. ఖర్జూరం పాలు రుచికరమైనవి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా అద్భుతమైనవి. ఎందుకంటే రెండూ పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. కలిపి తీసుకుంటే వాటి ప్రయోజనాలు రెట్టింపు అవుతాయి. ఖర్జూరంలో ఇనుము, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. మరోవైపు, పాలలో ప్రోటీన్, కాల్షియం, విటమిన్ డి, బి12 ఉంటాయి. ఇవి శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. మీరు ఆరోగ్యకరమైన శరీరాన్ని కాపాడుకోవాలనుకుంటే, సాదా పాలకు బదులుగా ఖర్జూరంతో మరిగించిన పాలు తాగడం అలవాటుగా చేసుకోండి.. ఖర్జూరం పాలు రుచికరమైనవి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా అద్భుతమైనవి. ఎందుకంటే రెండూ పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. కలిపి తీసుకుంటే వాటి ప్రయోజనాలు రెట్టింపు అవుతాయి.

## రోజూ వాడే ఉప్పు గురించి ఎవరికీ తెలియని నిజం..!



స్వచ్ఛమైన ఉప్పుకు గడువు తేదీ ఉండదు, కానీ ప్యాకెట్లపై కనిపించే తేదీ అయోడిన్, యాంటీ-కేకింగ్ ఏజెంట్ల ప్రభావం తగ్గడాన్ని సూచిస్తుంది. తేమ, గాలి తగలడం వల్ల అయోడిన్ పోషక విలువ క్షీణిస్తుంది, ఉప్పు ముద్దలుగా మారుతుంది. గడువు ముగిసినా, సరిగ్గా నిల్వ చేస్తే ఉప్పు సురక్షితమే; దాని పోషక విలువ మాత్రమే తగ్గుతుంది. గాలి చొరబడని కంటైనర్లలో నిల్వ చేయడం ఉత్తమం. వంటగదిలో అతి ముఖ్యమైన పదార్థం ఏది అంటే.. అందరూ ఠక్కున చెప్పే సమాధానం ఉప్పు అని. ఎందుకంటే? ఉప్పు లేకుండా ఏ వంటకం రుచికరంగా ఉండదు. కూర ఎంత మంచిదైనా చిటికెడు ఉప్పు లేకపోతే, ఆహారం తినకూడనిదిగా ఉంటుంది. అందుకే ఉప్పు లేని కూర వృధా అనే సామెత ఉంది. రుచిలో మాత్రమే కాకుండా ఆహారాన్ని ఎక్కువ కాలం నిల్వ ఉంచడంలో కూడా ఉప్పు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అయితే, మనం ప్రతిరోజూ ఉపయోగించే ఈ ఉప్పుకు గడువు తేదీ ఉంటుందా..? అనే సందేహం చాలా మందికి ఉంటుంది. మార్కెట్‌లో లభించే ఉప్పు ప్యాకెట్లపై గడువు తేదీని చూసి చాలా మంది అయోమయానికి గురవుతారు. నిజానికి స్వచ్ఛమైన ఉప్పు అంటే సోడియం క్లోరైడ్. ఇది ప్రకృతిలో త్వరగా చెడిపోదు. ఉప్పు తేమను ఆకర్షిస్తుంది. ఇది బ్యాక్టీరియా, సూక్ష్మజీవుల పెరుగుదలను తగ్గిస్తుంది. అయితే, మనం ఉపయోగించే టేబుల్ సాల్ట్ కేవలం ఉప్పు మాత్రమే కాదు. దానిలో అయోడిన్ కూడా కలుపుతారు. శరీరానికి అవసరమైన అయోడిన్‌ను అందించడానికి ఈ పద్ధతిని అవలంబిస్తారు.

# ఈ మరణాలను ఆపేదెలా..?



కళాశాలల్లో, కోచింగ్ సెంటర్లలో మార్కుల కోసం, ర్యాంకుల కోసంజరిగే తీవ్రమైన పోటీలో ఎంతో మంది యువత తమ చిరు నవ్వులు పోగొట్టుకుంటున్నారు. వారి మనసులలో పేరుకుపోయిన ఒత్తిడి, బయటకు చెప్పుకోలేని బాధ, చివరికి ప్రాణాలు తీసుకోవడానికి దారితీస్తోంది. ఈ భయంకరమైన పరిస్థితిని గుర్తించిన సుప్రీంకోర్టు కీలకమైన తీర్పు ఇచ్చింది. "నేర్చుకోవడంలో ఆనందం పోయి, ర్యాంకులు, ఫలితాలు, నిరంతర పోటీ ఆందోళనగా మారిపోయి ంది" అని న్యాయమూర్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై మద్దతు ఇవ్వడానికి, ఆత్మహత్యలను నివారించడానికి దేశంలో సమగ్రమైన, అమలు చేయదగిన చట్టపరమైన నియంత్రణలు లేవని కోర్టు లోతుగా విశ్లేషించింది. విద్యార్థుల ఆత్మహత్యలను ఆపడానికి 15 ముఖ్యమైన సూత్రాలతో కూడిన ఒక ప్రణాళికను ప్రకటించింది. విద్య అంటే కేవలం చదువు మాత్రమే కాదు, పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమని ఈ తీర్పు తేటతెల్లం చేసింది.

గణాంకాలు చెప్పే కఠిన వాస్తవం: జాతీయ నేర గణాంక సంస్థ 2022 నాటి "యాక్సిడెంటల్ డెత్స్ అండ్ సూసైడ్స్ ఇన్ ఇండియా" నివేదిక మన దేశంలో ఆత్మహత్య చేసుకున్న వారిలో 7.6 శాతం మంది విద్యార్థులే అని పేర్కొంది. 2022లో సుమారు 13,044 మంది విద్యార్థులు ప్రాణాలు తీసుకున్నారు. వీరిలో 2,248 మంది కేవలం పరీక్షలలో ఫెయిల్ అవడం వల్లే చనిపోయారని స్పష్టం చేసింది. 2001లో 5,425 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకో గా 2022 నాటికి ఈ సంఖ్య 13,044కి చేరింది. నియంత్రణ లేని కోచింగ్ పరిశ్రమ యువత జీవితాలను ఎలా ప్రమాదంలో పడేస్తుందో విశ్లేషిస్తుంది.

సుప్రీంకోర్టు జోక్యం ఎందుకు?: ఈ తీర్పునకు తక్షణ కారణం, తన కుమార్తెకు జరిగిన అన్యాయంపై సుక్దేవ్ సాహా చేసిన పోరాటం. విశాఖపట్నంలోని ఒక కోచింగ్ సెంటర్‌లో నీట్ కోసం చదువుతున్న అతని పదిహేడేళ్ల కుమార్తె 2023 జులై 14న హాస్టల్ పైకప్పు నుండి పడిపోయి అనుమానా స్పదంగా మరణించింది. ఈ సంఘటనపై పోలీసులు సరిగా విచారించడం లేదని, కోచింగ్ సెంటర్ యాజమాన్యం నిజాలను దాచిపె డుతోందని ఆరోపిస్తూ సాహా హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ న్యాయం జరగకపోవడంతో చివరికి సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఈ కేసును విచారించిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం%ॐ%ఆ ఒక్క సంఘటనను కేవలం వ్యక్తిగత విషాదంగా చూడకుండా అది దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక సంక్షోభానికి, వ్యవస్థాగత లోపానికి నిదర్శనంగా విశ్లేషించింది. పోలీసు దర్యాప్తులో "లోతైన లోపాలు" ఉన్నాయని, "కీలక ఆధారాలను దాచిపెట్టే అవకాశం" ఉందని గమనించి సిబిఐ విచారణకు ఆదేశించడం

ద్వారా వ్యవస్థల మధ్య జవాబుదా రీతనం లేకపోవడంపైనా కోర్టు పరోక్షంగా దృష్టి సారించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, జీవించే హక్కు పరిధిలో మానసిక ఆరోగ్యం ఒక అంతర్భాగమని కోర్టు స్పష్టం చేసింది. ఈ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, అందుకే ఈ ఆదేశాలను జారీ చేయాల్సి వచ్చిందని పేర్కొంది.

సంస్థలే జవాబుదారీ వహించాలి: విద్యార్థుల సమస్యలను విద్యా సంస్థలు పట్టించుకోకపోయినా, ఆ నిర్లక్ష్యం ఆత్మహత్యకు దారితీస్తే, ఆ సంస్థలే బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు గట్టిగా హెచ్చరించిం ది. ఈ తీర్పు విద్యార్థుల మానసిక ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటానికి ఒక బహుళ-రంగ విధాన ఆవశ్యకతను ప్రతిబింబిస్తుంది. అన్ని విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు ఒకే రకమైన మానసిక ఆరోగ్య విధానాన్ని పాటించాలి. దేశవ్యాప్తంగా మానసిక ఆరోగ్యానికి ఒక ప్రామాణిక విధానాన్ని ఏర్పాటు చేయాలి. వంద మందికి పైగా విద్యార్థులున్న ప్రతి విద్యా సంస్థలో కనీసం ఒక అర్హత కలిగిన కౌన్సెలర్, సైకాలజిస్టును తప్పనిసరిగా నియమించాలి. చిన్న సంస్థలు తగినంత మంది కౌన్సెలర్‌లు ఉండేలా చూసుకోవాలి. పరీక్షా సమయాల్లో విద్యార్థి బృందాలకు మెంటార్‌లను కేటాయించాలి. మానసిక ఆరోగ్య సేవలు, స్థానిక ఆసుపత్రులు, ఆత్మహత్య నివారణ హెల్ప్‌లైన్‌లకు తక్షణ రెఫరల్ కోసం అన్ని విద్యా సంస్థలు ప్రోటోకాల్‌లను ఏర్పాటు చేయాలి.

ఇది అత్యవసర పరిస్థితుల్లో త్వరగా చర్యలు తీసుకోవడానికి సహాయపడుతుంది. టెలీ-మానస్, ఆత్మహత్యల నివారణ హెల్ప్‌లైన్ నంబర్‌లను హాస్టళ్లు, తరగతి గదులు, సాధారణ ప్రాంతాలు, వెబ్‌సైట్‌లలో పెద్ద అక్షరాలతో ప్రముఖంగా ప్రదర్శించాలి. బోధన, బోధనేతర సిబ్బంది అందరూ

కనీసం సంవత్సరానికి రెండుసార్లు ధృవీకరించబడిన మానసిక ఆరోగ్య నిపుణులచే శిక్షణ పొందాలి. ఈ శిక్షణలో మానసిక ప్రథమ చికిత్స, ఆత్మహత్య సంకేతాలను గుర్తించడం, స్వీయ-హానిని ఎదుర్కోవడం, రెఫరల్ విధానాలు ఉండాలి. ఉపాధ్యాయులు, వార్డెన్లు మొదలైనవారు విద్యార్థులలో మానసిక క్షోభను గుర్తించి, సరిగ్గా స్పందించడానికి ఇది కీలకం. తల్లిదండ్రులు, సంరక్షకులను నిరంతరం అవగాహనా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించా లి. విద్యార్థులపై అనవసరమైన విద్యా ఒత్తిడిని తగ్గించి ఇంట్లో సహాయకవాతావరణాన్ని ప్రోత్సహించడం ఈ సెషన్ల లక్ష్యం. లైంగిక వేధింపులు, ర్యాగింగ్, కులం, వర్గం, లింగం, లైంగిక ధోరణి, వైకల్యం, మతం లేదా జాతి ఆధారిత బెదిరింపులకు సంబంధించి న సంఘటనలను నివేదించడానికి, పరిష్కరించడానికి, నివారించడానికి పటిష్టమైన, గోప్యమైన అందుబాటులో ఉండే సమగ్ర ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలను ఏర్పాటు చేయాలి. ఫిర్యాదుదారులు లేదా విజిల్ బ్లోయర్‌లపై ప్రతీకార చర్యలకు "జీరో-టాలరెన్స్ విధానం" ఉండాలి. ఇటువంటి కేసులలో మానసిక ఆరోగ్య నిపుణులకు తక్షణ రెఫరల్ తప్పనిసరి. ఫిర్యాదులపై సకాలంలో లేదా తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైతే ప్రత్యేకించి అటువంటి నిర్లక్ష్యం విద్యార్థి ఆత్మహత్యకు లేదా స్వీయ-హానికీ దారితీస్తే, అది "సంస్థాగత దోషం'గా పరిగణించబడుతుంది. ఇది నిర్వాహకులను నియంత్రణ మ చట్టపరమైన పరిణామాలకు బాధ్యులను చేస్తుంది. అన్ని హాస్టళు ట్యాంపర్-ప్రూఫ్ సీలింగ్ ఫ్యాన్‌లు, భద్రతా పరికరాలను అమర్చాలి. అలాగే ఆత్మహత్యా యత్నాలను నిరోధించడానికి పైకప్పులు, బాల్కనీలు ఇతర ప్రమాదకర ప్రాంతాలకు ప్రవేశాన్ని నియంత్రించాలి. అకడమిక్ పని తీరు ఆధారంగా విద్యార్థుల బ్యాచ్‌లను వేరుచేయడం, బహిరం గంగా అవమానించడం, విద్యార్థి సామర్థ్యానికి అనుగుణంగా లేని విద్యా లక్ష్యాలను విధించడం వంటివి కోచింగ్ సెంటర్లు, విద్యా సంస్థలు చేయకూడదు. ఇది ఒత్తిడిని తగ్గించి, విద్యార్థులపై అనవసరమైన భారాన్ని తొలగించడానికి సహాయ పడుతుంది. విద్యా సంస్థలలో మానసిక ఆరోగ్యం శ్రేయస్సు పద్ధతులపై వార్షిక బాహ్య నిపుణులతో నిర్వహించాలి. ఆత్మహత్యా యత్నాన్ని జిల్లా అధికారులకు అధికారికంగా నివేదించాలి. సంస్థలు అంతర్గత విచారణలు నిర్వహించి, నివారణ చర్యలను నమోదు చేయాలి, ఇది పారదర్శక తను పెంచుతుంది. బాధ్యతను నిర్ధారిస్తుంది. విద్యార్థుల ఆత్మహత్య లు, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన డేటాను సేకరించడానికి, విశ్లేషించడానికి ఒక జాతీయ డేటా బేస్‌ను ఏర్పాటు చేయాలని పరోక్షంగా ఈ తీర్పు సూచిస్తుంది. చివరగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు రెండు నెలల్లోగా ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల నమోదు,

నియంత్రణ, పర్యవేక్షణకు నిబంధనలను నోటిఫై చేయాలి, ఈ నిబంధనలు విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్య రక్షణలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఇది కోచింగ్ సెంటర్ల అదుపులేని వృద్ధిని, వాటిలో నెలకొన్న ఒత్తిడిని పరిష్కరించడానికి వాటిని ఎంత పకడ్బందీగా అమలు చేస్తారనే దానిపై ఆధారపడి ఉ ంటుంది. వార్షిక తనిఖీలు జవాబుదారీతనాన్ని పెంచుతాయి. కేవలం మార్కుల వెనుక పరిగెత్తే ధోరణిని వదిలిపెట్టి, పిల్లల సమగ్ర అభివృద్ధికి, మానసిక స్థితిస్థాపకతను ప్రోత్సహించే విద్య వైపు మన సమాజం మళ్లినప్పుడే సాధ్యమవుతుంది.

# డీలర్ దగ్గరే వాహనాల రిజిస్ట్రేషన్

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. కొత్తగా వ్యక్తిగత వాహనాలను కొనుగోలు చేసే సామాన్యులకు ఊరటనిచ్చేలా ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ కోసం వాహనదారులు ప్రాంతీయ రవాణా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేదు. వాహనం కొనుగోలు చేసిన షోరూమ్‌లోనే అంటే డీలర్ వద్దనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసేలా నూతన సంస్కరణలను అమల్లోకి తెచ్చారు. కొంతకాలంగా ఆర్టీఏ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ అంటేనే అవినీతికి నిలయమనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా వ్యక్తిగత వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వెళ్లినప్పుడు, అక్కడ ఉ ండే మధ్యవర్తులు లేదా అధికారులకు ముడుపులు ఇస్తేనే పనులు జరుగుతున్నాయన్న ఫిర్యాదులు పెరిగాయి. . ఈ పరిస్థితిని గమనించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గతేడాది డిసెంబర్ 19న రవాణా శాఖాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా, డీలర్ల వద్దనే నేరుగా రిజిస్ట్రేషన్ చేసే విధానాన్ని తీసుకురావాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రవాణాశాఖ కమిషన్ ఇలంబర్తి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నూతన విధానాన్ని సంబంధించి అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను కేవలం 15 రోజుల్లోగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఈ సేవలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నారు. వాస్తవానికి కేంద్ర రోడ్డు రవాణా, రహదారి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో వాహన్, సారథి పోర్టల్ ద్వారా దేశంలోని పలు రాష్ట్రాల్లో ఈ విధానం ఇప్పటికే అమలవుతోంది. అయితే తెలంగాణలో ఈ పోర్టల్‌లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడానికి మరో ఆరు నెలల సమయం పట్టే అవకాశం ఉండటంతో, ప్రజలకు తక్షణ సౌకర్యం కోసం ప్రభుత్వం ఈ తాత్కాలిక సాఫ్ట్‌వేర్ ఏర్పాటు చేస్తోంది. ఇప్పటి వరకు ఉన్న నిబంధనల ప్రకారం, ఎవరైనా కొత్త వాహనాన్ని కొనుగోలు చేస్తే డీలర్ వద్ద కేవలం తాత్కాలిక రిజిస్ట్రేషన్ మాత్రమే జరిగేది. శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం తప్పనిసరిగా వాహనాన్ని ఆర్టీఏ కార్యాలయానికి తీసుకెళ్లాల్సి వచ్చేది. కానీ కొత్త నిబంధనల ప్రకారం, అధీకృత డీలర్ వద్దనే శాశ్వత రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

వాహనదారులు డీలర్ వద్ద సమర్పించాల్సిన పత్రాలు: వాహన్ ఇన్వాయిస్, ఫారం-21( విక్రయ ధ్రువీకరణ పత్రం), ఫారం-22(రోడ్డు అనుకూలత ధ్రువీకరణ), బీమా, కొనుగోలుదారుల చిరునామా ధ్రువీకరణ పత్రం , సదరు వ్యక్తి పేరు మీద మరో వాహనం లేదని తెలిపే డిక్లరేషన్, కొనుగోలుదారుల ఫొటో, సంతకం స్కాన్ కాపీ, వాహనం ఇంజిన్, ఛాసిస్ నంబర్ల ఫొటోలు , రవాణా శాఖ నిర్దేశి ంచే ఇతర అవసరమైన పత్రాలు , ఈ పత్రాలన్నింటినీ డీలర్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఆ తర్వాత రిజిస్టరింగ్ అథారిటీ లేదా అదనపు రిజిస్టరింగ్ అథారిటీ ఆ పత్రాలను నిశితంగా పరిశీలిస్తారు. అన్ని నిబంధనల ప్రకారం ఉంటే దరఖాస్తును ఆమోదిస్తారు. లేని పక్షంలో తిరస్కరించే అధికారం ఉంటుంది. దరఖాస్తు ఆమోదం పొందిన తర్వాత, వాహనదారులకు రిజిస్ట్రేషన్ పత్రం కోసం ఎదురు చూడాల్సిన పని లేదు. నమోదు ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఆర్సీ కార్డు నేరుగా స్పీడ్ పోస్టు ద్వారా కొనుగోలుదారుల చిరునామాకు పంపిస్తారు. దీని వల్ల వాహనదారులకు సమయం ఆదా అవుతుంది. కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమ తప్పుతుంది. ఈ సడలింపుల వల్ల ఎటువంటి అక్రమాలు జరగకుండా ప్రభుత్వం కఠిన నిబంధనలను కూడా పెట్టింది. డీలర్ల వద్ద ఉన్న వాహనాల నిల్వలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికారులు ఎప్పుడైనా తనిఖీ చేయవచ్చు. వెహికల్ ఇన్‌స్పెక్టర్, ఆర్టీవో, డీటీసీ, జేటీసీ, రవాణా కమిషనర్ కూడా అధీకృత డీలర్ల వద్ద తనిఖీలు చేయవచ్చు. తద్వారా నిబంధనలు ఉల్లంఘించే డీలర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.


## సర్పంచ్ లను సన్మానించిన మేకల మార్కెట్ నాయకులు

కమాన్ పూర్: సెంటినరీ కాలనీ లోని మేకల మార్కెట్ లో ఇటీవల ఎన్నికైన స్థానిక రత్నాపూర్ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు, పన్నూరు సర్పంచ్ చిందం మహేష్ లను మేకల మార్కెట్ నాయకులు ఘనంగా సన్మానించారు.

మైసమ్మ దేవాలయంలో పూజరి శ్రీనివాసచార్యులు ప్రత్యేక పూజలునిర్వహించారు. సర్పంచ్ లను శాల్వాలతో సత్కరించి బొకే అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామాంజనేయ మేకల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఒర్రె సురేష్,ఒర్రె సదయ్య, అల్వాల వెంకన్న,అల్వాల తిరుపతి, బత్తిని ఐలయ్య, బనుక అంజి, ఎండీ గఫూర్ తదితరులు పాల్గొన్నారు.



# గర్భవతిని చేస్తే 10 లక్షలు.. భంగపడ్డ పురుషులు!



పాట్నా, : 'మహిళను గర్భవతిని చేసి రూ.10 లక్షల బహుమతి పొందండి' అంటూ సోషల్ మీడియాలో వెల్లువెత్తిన ప్రకటనలు బీహార్‌లో కొత్త రకం మోసానికి తెర తీశాయి. అఖిల భారత గర్భిణి ఉద్యోగంగా వర్ణిస్తూ సోషల్ మీడియాలో ప్రకటనలు వెల్లువెత్తాయి. ఉచితంగా లైంగిక సుఖం దొరకడంతోపాటు నగదు బహుమతి కూడా దక్కుతుందని ఉత్సాహపడిన పురుష పుంగవులు ప్రాథమిక చార్జీల కింద కొంత డబ్బును చెల్లించారు. చివరకు తాము మోసపోయినట్లు ఆలస్యంగా గ్రహించారు. సంతానం లేని మహిళలను గర్భవతిని చేసి నగదు బహుమతిని పొందండంటూ పురుషుల బలహీనతలతో ఆడుకుని డబ్బు పోగేసుకున్న ఓ ఆన్‌లైన్ స్కామ్‌స్టర్లను బీహార్‌లోని నవాద సైబర్ పోలీసులు అరెస్టు చేశారు. తక్కువ వడ్డీకి రుణాలు, నకిలీ ఉద్యోగాల పేరిట కూడా ఈ ముఠా ప్రజలను మోసగించినట్లు పోలీసులు చెప్పారు. ఇందుకు సంబంధించి నవాదకు చెందిన రంజన్ కుమార్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ నేరారోపణలతో ఓ మైనర్‌ని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అఖిల భారత గర్భిణి సర్వీస్ పేరిట!: వినడానికి వింతగా అనిపించవచ్చు కాని ఈ ప్రకటనను ఉద్యోగ, రుణాలకు సంబంధించిన ప్రకటనలలో స్కామ్‌స్టర్లు చేర్చారు. ప్లేబాయ్ సర్వీసు అని తప్పుదారి పట్టించే శీర్షికలను ధని ఫైనాన్స్, ఎస్‌బీఐ చీప్ లోన్స్ వంటి నకిలీ ప్రకటనలలో జత చేసి అమాయక ప్రజలకు ఎర వేశారు. అంతేగాక వీటిని ఫేస్‌బుక్,

వాట్సాప్‌లలో కూడా పంపించడం మొదలుపెట్టారు. ఒక మహిళను గర్భవతిని చేస్తే రూ.10 లక్షలు అందచేస్తామని నిందితులు వాగ్దానం చేశారు. ఒకవేళ విఫలమైనా బహుమతిలోసగం డబ్బు లభిస్తుందని కూడా నమ్మ బలికారు. తాము ఎంపిక చేసుకున్న ఫోన్ నంబర్లకు లేడీ మోడల్స్ ఫొటోలు పంపించి ఉచిత సెక్స్ ఆఫర్‌తో ఎరవేశారు. రిజిస్ట్రేషన్ ఫీజు, హోటల్ చార్జీలు మొదలైనవి చెల్లించాల్సి ఉంటుందని నిబంధన పెట్టారు.

# మంత్రుల ప్రేమ వ్యవహారం..?

హైదరాబాద్,: 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అలాగని జనాలు వన్ సైడ్ విక్టరీని కాంగ్రెస్ పార్టీకి అందించలేదు. గులాబీ పార్టీ బలమైన ప్రతిపక్షంగా ఇప్పటికీ ఉంది. పార్లమెంటు ఎన్నికల్లో 0 సీట్లు వచ్చినప్పటికీ.. సర్పంచ్ ఎన్నికలలో సత్తా చూపించలేకపోయినప్పటికీ? సోషల్ మీడియాలో మాత్రం కాంగ్రెస్ పార్టీ గులాబీ పార్టీ కంటే అత్యంత బలంగా ఉంది. వాస్తవానికి ఈ విషయంలో రేవంత్ రెడ్డి ఒక విఫల ముఖ్యమంత్రి. ఇక మిగతా మంత్రుల సంగతి గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది.నేటి కాలంలో సోషల్ మీడియాలో వచ్చే ప్రతి ఆరోపణకు అధికార పార్టీ నుంచి కౌంటర్ ఉండాల్సిందే. అవసరమైతే ఆ కౌంటర్ చాలా సాలిడ్ గా ఉండాలి. దీనికోసం అనేక వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. ప్రభుత్వం నుంచి అమలవుతున్న పథకాలను పకడ్బందీగా ప్రచారం చేసుకోవాలి. అదే సమయంలో గులాబీ పార్టీ చేసే విష ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలి. కానీ ఇది అధికార కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం చేతకావడం లేదు. పైగా ఆ పార్టీ సోషల్ మీడియా వింగ్ అత్యంత దారుణమైన ప్రదర్శన చేస్తోంది. కౌంటర్ ఇవ్వడం కాదు కదా కనీసం.. తనను తాను కాపాడుకోవడం కూడా ఆ పార్టీకి, ఆ ఆ పార్టీ సోషల్ మీడియాకు ఏమాత్రం చేతకావడం లేదు.తాజాగా గులాబీ పార్టీ అనుకూల సోషల్ మీడియా తెలంగాణ మంత్రుల మీద విష ప్రచారం మొదలుపెట్టింది. ఏకంగా ఆ మంత్రులు తమ స్థాయిని మర్చిపోయి, తమ వయసును మర్చిపోయి ప్రేమ వ్యవహారాలు సాగిస్తున్నారని బాంబు పేల్చింది. ఇటీవల సెక్రటేరియట్లో ఓ అధికారి షాడో గా వ్యవహరిస్తున్నారని.. పై స్థాయిలో అండదండలు ఉండడంతో క్యాబినెట్ స్థాయిలో ప్రోటోకాల్ ఇస్తున్నామని చెబుతున్నారని రాజ్ టీవీ ఒక సంచలన కథనాన్ని ప్రసారం చేసింది. దానిని మర్చిపోకముందే ఎన్టీవీ నల్గొండకు సంబంధించిన ఓ మంత్రికి వ్యవహారాన్ని కథనం రూపంలో ప్రసారం చేసింది. నల్గొండ జిల్లా చెందిన ఓ మంత్రి.. ఓ కలెక్టర్ విషయంలో పిచ్చిపిచ్చిగా ప్రవర్తించారని.. ఆమెతో ప్రేమ వ్యవహారం కూడా సాగించారని.. ఎన్టీవీ ఆ కథనంలో ప్రసారం చేసింది. అయితే ఆ ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి ఆ కలెక్టర్ ను ప్రభుత్వం బదిలీ చేయించిందని ఎన్ టీవీ ప్రసారం చేసిన కథనంలో పేర్కొంది.రాజ్ టీవీ, ఎన్ టివి ప్రసారం చేసిన కథనాలను గులాబీ పార్టీ సోషల్ మీడియా తనకు అనుకూలంగా మార్చుకుంది. ఈ కథనాలకు కాస్త మసాలా జోడించి ఆ పార్టీ సోషల్ మీడియా అడ్డగోలుగా ప్రచారం చేయడం మొదలుపెట్టింది. తెలంగాణ రాష్ట్రంలో మంత్రులు ప్రేమ వ్యవహారాలలో మునిగి తేలుతున్నారని.. ఏకంగా సెక్రటేరియట్లో ఓ అధికారి తనకు పై స్థాయి అండ ఉందని ప్రచారం చేసుకుంటున్నారని.. అందువల్లే అధికారులు ఆమెకు క్యాబినెట్ స్థాయి ప్రోటోకాల్ ఇస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.మరోవైపు కరీంనగర్ జిల్లాకు చెందిన ఓ మంత్రి మహిళా అధికారులను వేధిస్తున్నారని.. కనీసం సీనియర్ మహిళా విలేకరులను కూడా వదిలిపెట్టడం లేదని.. ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో వాస్తవాలు ఎలా ఉన్నప్పటికీ గులాబీ పార్టీ సోషల్ మీడియా మాత్రం విపరీతంగా ప్రచారం మొదలుపెట్టింది. మరి దీనికి కాంగ్రెస్ పార్టీ ఎలాంటి కౌంటర్ ఇస్తుంది? అనే ప్రశ్నకు ఇప్పుడు సమాధానం లభించాల్సి ఉంది.

# విద్యుత్ ప్రయివేటీకరణపై వెనక్కి

## - కార్మికుల పోరాటంతో దిగొచ్చిన పుదుచ్చేరి ప్రభుత్వం
## - ఇఇఎఫ్ఐ హర్షం



పుదుచ్చేరి : కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలోని ప్రభుత్వం విద్యుత్‌శాఖను 100 శాతం ప్రయివేటీకరించేందుకు 2022లో టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే కార్మికులు, ప్రజల పోరాటంతో దిగొచ్చిన ప్రభుత్వం తాజాగా ఆ నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. దీన్ని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఇఇఎఫ్ఐ) స్వాగతించింది. ఈ మేరకు ఇఇఎఫ్ఐ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ కార్మికులు, ట్రేడ్ యూనియన్లు, పుదుచ్చేరి ప్రజలు సాగించిన అలుపెరగని పోరాటానికి ఇది దక్కిన గొప్ప విజయమని పేర్కొంది.

ప్రయివేటీకరణపై ఆందోళన: పుదుచ్చేరి విద్యుత్ ప్రయివేటీకరణ వ్యతిరేక కమిటీ, ఇతర అనుబంధ సంస్థలు ఈ ఉద్యమాన్ని ముందుండి నడిపించాయి. 2022 నవంబరు 16న మద్రాస్ హైకోర్టు నుండి స్టే ఆర్డర్ పొందడం, విద్యుత్ ఉద్యోగుల సంఘాల నిరంతర నిరసనలు, రాజకీయ పార్టీల వ్యతిరేకత కారణంగా ప్రయివేటీకరణ ప్రక్రియ నిలిచిపోయింది. ముఖ్యంగా 2025 జులై 26న 'అదానీ ఎలక్ట్రిసిటీ బోర్డ్ పుదుచ్చేరి లిమిటెడ్' పేరుతో రిజిస్ట్రేషన్ చేయడంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. దీనితో ప్రయివేటీకరణ జరగదని ప్రభుత్వం బహిరంగంగా హామీ ఇవ్వాల్సి వచ్చింది.ప్రభుత్వం ఈ టెండర్‌ను రద్దు చేసినప్పటికీ, 'టిఒటిఇఎక్స్' మోడల్ ద్వారా స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఇఇఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. నాలుగు లక్షలకుపైగా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్ పంపిణీ సేవలను 'అప్రావా ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్'కు అప్పగించడం పరోక్షంగా ప్రయివేటీకరణ చేయడమేనని విమర్శించింది. మీటర్ రీడింగ్, బిల్లింగ్, వసూళ్ల వంటి కీలక విధులను ప్రయివేట్ సంస్థలకు అప్పగించడం వల్ల ప్రజల సంక్షేమం కంటే ప్రయివేట్ లాభాలకే ప్రాధాన్యత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. విద్యుత్‌శాఖ ఎప్పటికీ ప్రభుత్వ రంగంలోనే ఉండాలని, ఏ రూపంలోనూ ప్రయివేటీకరించకూడదని, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల అమలు, అప్రావా ఎనర్జీకి ఇచ్చిన 'టిఒటిఇఎక్స్' మోడల్ కాంట్రాక్టును తక్షణమే రద్దు చేయాలని ఇఇఎఫ్ఐ డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ విద్యుత్ సేవలను కాపాడటానికి తాము కట్టుబడి ఉన్నామని, పుదుచ్చేరిలో సాధించిన ఈ విజయం దేశవ్యాప్తంగా జరుగుతున్న ఇలాంటి పోరాటాలకు స్ఫూర్తినిస్తుందని ప్రకటనలో పునరుద్ఘాటించింది.

# ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచొద్దు

## నియామకాలు చేపట్టాలంటున్న విద్యుత్ ఉద్యోగులు



అమరావతి : ఉద్యోగం 60 ఏళ్లకు చాలు, అంతకుమించి వయసు వద్దని విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కొత్త వారిని నియమించుకోవడం ద్వారా విద్యుత్ సంస్థలపై ఆర్థిక భారం, ప్రస్తుత ఉద్యోగులకు పనిభారం తగ్గుతుందని వారు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచింది. ఉద్యోగ విరమణ తరువాత వారికివ్వాల్సిన ఆర్థిక బకాయిల నుంచి ప్రభుత్వం తప్పించుకునేందుకు వయసు పెంచిందని ఇప్పటికే ఉద్యోగులు భావిస్తున్నారు. విద్యుత్ కార్పొరేషన్లలోనూ ఇలానే అమలు చేసి ఆర్థిక భారం నుంచి తప్పించుకోవాలని చూస్తోంది. అందులో భాగంగానే వీరికి కూడా ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనికోసం మంత్రివర్గ ఉపసంఘాన్నీ ఏర్పాటు చేసింది. ఈ ఉపసంఘం ఇప్పటికే పలుమార్లు సమావేశమైంది. అయితే 62 ఏళ్ల ఉద్యోగ విరమణ తమకొద్దని విద్యుత్ సంస్థల్లోని ఉద్యోగులు విద్యుత్ సంస్థల యాజమాన్యాలకు, రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సంస్థల ఉద్యోగులపై పనిభారం ఎక్కువగా ఉంటుంది. 24 గంటలు అందుబాటులో ఉండాలి. వీళ్ల పని ఎప్పుడూ ప్రమాదంతో కూడుకున్నది. ఇతర శాఖలతో పోలిస్తే శారీరకంగా కఠినమైన పనులు చేయాల్సి ఉంటుంది. విద్యుదుత్పత్తి కేంద్రాల్లో పనిచేసే ఉద్యోగులు బాయిలర్ నిర్వహణ, ఇతర కీలక పనులు చేయాలి. ట్రాన్స్‌కోలో చేసేవారు లైన్ల నిర్వహణ వంటి పనులు, డిస్కమ్‌లలో పనిచేసే ఉద్యోగులు తుపానులు వంటి విపత్కర పరిస్థితుల్లోనూ పోల్స్ వంటివి ఎక్కి పనిచేయాల్సిందే. ఏళ్ల తరబడి పనిచేయడం వల్ల ఇలాంటి పనులు 60 ఏళ్లు దాటిన తరువాత కూడా చేసేందుకు శరీరం సహకరించదు. రానున్న రెండేళ్లలో ఉద్యోగ విరమణకు అర్హులైన ఉద్యోగుల్లో 90 శాతం ఇలాంటి పనులు చేసేవారే ఉన్నారని, కావున ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచొద్దని వారు కోరుతున్నారు. ఈ విషయమై ఎపిఎస్ఇబి ఇఇ అసోసియేషన్, ఎపిఎస్ఇబి ఎఇఇ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే పలుమార్లు లేఖలు రాశాయి.

పెరుగుతోన్న పనిభారం: విద్యుత్ సంస్థల్లో సుమారు ఏడేళ్ల నుంచి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ (ఎఇఇ) నియామకాలు లేవు. మొత్తం 7,500 మంజూరైన పోస్టులుంటే ప్రస్తుతం సుమారు 5,800 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. సుమారు 1,700 పోస్టుల వరకు ఖాళీలు ఉన్నాయి. ఈ పోస్టులను భర్తీ చేయాలని ఇప్పటికే ఉద్యోగ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి, విద్యుత్ సంస్థల యాజమాన్యాలను కోరుతున్నాయి. నియామకానికి సంబంధించిన ఫైల్ ఇంధనశాఖ నుంచి ముఖ్యమంత్రి వద్దకు వెళ్లింది. ముఖ్యమంత్రి అనుమతి రాగానే నియామక ప్రక్రియ చేపడతామని ఇంధనశాఖ.. సంఘాలకు తెలిపింది. సుమారు ఏడాది నుంచి ఇదే మాట చెబుతున్నారని, నియామకం మాత్రం చేపట్టడం లేదని, మరోపక్క పనిభారం పెరుగుతోందని సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.

# కోడ్ అడిగి.. కాల్స్ 'ఫార్వర్డ్' తో టోకరా వేసి..




న్యూఢిల్లీ: మొబైల్ ఫోన్‌లో ఉండే కాల్ ఫార్వర్డింగ్ ఫీచర్ అమాయకులను దోచుకోవడానికి మోసగాళ్లకు ఉపయోగపడుతున్నది. ఇండియన్ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) జారీ చేసిన ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం, మోసగాళ్లు సాధారణ ప్రజలకు ఫోన్ చేసి, తాము కొరియర్ లేదా డెలివరీ సర్వీస్ ఏజెంట్లుగా చెప్పుకుంటు న్నారు. ప్యాకేజీని కన్‌ఫర్మ్ చేయాలని,
లేదా రీషెడ్యూల్ చేయాలని సాకు చెప్తున్నారు. ఈ సంభాషణ సాధారణమైనదిగానే కనిపిస్తుంది. డెలివరీ విషయంలో ఓ చిన్న సమస్య వచ్చిందని, వివరాల ధ్రువీకరణ కోసం ఓ చిన్న కోడ్‌ను డయల్ చేయాలని చెప్తారు. ఈ కోడ్‌ను ఎస్‌ఎంఎస్ ద్వారా పంపిస్తారు. ఈ కోడ్‌కు ముందు 21, 61 లేదా 67 ఉంటాయి. ఈ కోడ్‌ను డయల్ చేసినవారి ఫోన్‌లో కాల్ ఫార్వర్డింగ్ ఆప్షన్ యాక్టివేట్ అవుతుంది. ఇన్ కమింగ్ కాల్స్‌ను ఆ మోసగాళ్ల నియంత్రణలో ఉన్న ఫోన్ నంబరుకు పంపిస్తుంది.

యూఎస్ఎస్‌డీ కాల్స్ దుర్వినియోగం: అన్‌స్ట్రక్చర్డ్ సప్లిమెంటరీ సర్వీస్ డేటా (యూఎస్ఎస్‌డీ) అనే టెలికాం ప్రోటోకాల్ వల్ల ఇంటర్నెట్ కనెక్షన్ లేకుండానే నెట్‌వర్క్ సర్వీసులను యాక్సెస్ చేయవచ్చు. దీనిని ఈ కుంభకోణానికి మోసగాళ్లు ఉపయోగించుకుంటున్నారు. బ్యాంకుల నుంచి వచ్చే వెరిఫికేషన్ కాల్స్, చెల్లింపుల కోసం వచ్చే కన్ఫర్మేషన్ ఓటీపీలు, వాట్సాప్, టెలిగ్రామ్ వంటి ప్లాట్‌ఫాంల నుంచి వచ్చే ఆథెంటికేషన్ మెసేజ్‌లు యూజర్లకు కాకుండా మోసగాళ్లకు చేరుతాయి. గుర్తు తెలియని కాలర్లు పంపించే యూఎస్ఎస్‌డీ కోడ్స్ ప్రారంభంలో 21. 61 లేదా 67 ఉంటే, ఆ కోడ్‌లను డయల్ చేయవద్దు. కాల్ ఫార్వర్డింగ్ యాక్టివేషన్‌లో ఉందని యూజర్లకు అనుమానం వస్తే, వెంటనే చచ002చ కు డయల్ చేసి అన్ని ఫార్వర్డింగ్ సర్వీసులను డీయాక్టివేట్ చేయాలి. బాధితులు నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కి ఫోన్ చేయాలి.


# కాంగ్రెస్ గూటికేనా..?

హైదరాబాద్, : తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శాసనమండలి వేదికగా తీసుకున్న నిర్ణయం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. తన రాజీనామాను ఆమోదించాల్సిందేనని ఆమె నిండు సభలో పట్టుబట్టడం, మండలి ఛైర్మన్ దాన్ని పునరాలోచించుకోవాలని సూచించడం వంటి పరిణామాలు ఒక పొలిటికల్ థ్రిల్లర్‌ను తలపిస్తున్నాయి. అయితే, ఈ రాజీనామా వెనుక కేవలం అసంతృప్తి మాత్రమే ఉందా? లేక దీని వెనుక ఒక భారీ రాజకీయ వ్యూహం దాగి ఉందా? అన్నది ఇప్పుడు ఆసక్తిక రంగా మారిందిశాసనమండలిలో కవిత ప్రవర్తించిన తీరు బీఆర్ ఎస్ శ్రేణులను సైతం విస్మయానికి గురిచేసింది. తన రాజీనామా లేఖను ఆమోదించాలని ఆమె ఛైర్మన్ ను కోరగా, తొందరపడవద్దని, నిర్ణయంపై పునరాలోచించుకోవాలని ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. అయినప్పటికీ, కవిత తన నిర్ణయానికి కట్టుబడి ఉంటారా లేక ఛైర్మన్ సూచన మేరకు వెనక్కి తగ్గుతారా అనేది ప్రస్తుతానికి సస్పెన్స్ గానే ఉంది. కానీ, సభలో ఆమె బీఆర్ఎస్ పార్టీ విధానాలపై, నాయకత్వంపై పరోక్షంగా నిప్పులు చెరిగిన తీరు చూస్తుంటే.. గులాబీ పార్టీతో ఆమె బంధం తెగిపోయినట్లేనని విశ్లేష కులు భావిస్తున్నారు.ఈ మొత్తం ఎపిసోడ్ లో కవిత చేసిన ఒక వ్యాఖ్య అత్యంత కీలకమైనది. "వచ్చే ఎన్నికల నాటికి 'జాగృతి' ఒక శక్తిగా రూపాంతరం చెందుతుంది, అందరూ ఆశీర్వదించాలి" అనిఆమె కోరడం వెనుక పెద్ద ప్లాన్ ఉందని అర్థమవుతోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో సాంస్కృతిక సారథిగా ఉన్న తెలంగాణ జాగృతిని ఇప్పుడు పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మార్చే యోచనలో కవిత ఉన్నట్లు స్పష్టమవుతోంది. బీఆర్ఎస్ లో ఇన్నాళ్లుగా ఉన్న అసమ్మతిని, తనకంటూ ఉన్న వ్యక్తిగత క్యాడర్ ను జాగృతి వేదికగా ఏకం చేయడం ఆమె తక్షణ కర్తవ్యంగా కనిపిస్తోంది.కవిత కొత్త పార్టీ పెడతారన్న వార్తల నడుమ.. అత్యంత ఆసక్తికరమైన ప్రచారం విలీనం చుట్టూ తిరుగుతోంది. వైఎస్ జగన్ సోదరి షర్మిల మొదట 'వైఎస్ఆర్టీపీ' పేరుతో పార్టీ పెట్టి, ఆ తర్వాత దాన్ని కాంగ్రెస్ లో విలీనం చేసి, ఇప్పుడు పీసీసీ చీఫ్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పుడు కవిత కూడా అదే బాటలో నడవబోతున్నారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి.రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. కవిత నేరుగా కాంగ్రెస్ లో చేరడం కంటే, జాగృతిని పార్టీగా మార్చి, ప్రజల్లోకి వెళ్లాక, ఎన్నికల సమయానికి కాంగ్రెస్ లో విలీనం చేయడం వ్యూహాత్మకంగా మంచిదనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీనివల్ల అటు సొంత బలం నిరూపించుకోవడంతో పాటు, ఇటు కాంగ్రెస్ హైకమాండ్ వద్ద బార్గేనింగ్ పవర్ పెరుగుతుందన్నది అంచనా.ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాం శమయ్యాయి. కవిత కాంగ్రెస్ లోకి రావచ్చంటూ ఆయన చేసిన ప్రకటన.. తెరవెనుక జరుగుతున్న మంత్రాంగం బయటపడేలా చేసింది. బీఆర్ఎస్ ను, ముఖ్యంగా కేసీఆర్ కుటుంబాన్ని దెబ్బకొట్ట డానికి కాంగ్రెస్ పార్టీ కవితను ఒక 'బ్రహ్మాస్త్రం'లా వాడుకోవాలని చూస్తున్నట్టు తెలుస్తోంది. కేసీఆర్ కుమార్తెనే కాంగ్రెస్ గూటికి చేరితే.. అది బీఆర్ఎస్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడమే కాక, ప్రజల్లో ఆ పార్టీ విశ్వసనీయతను పూర్తిగా దెబ్బతీస్తుంది.మొత్తానికి కవిత రాజీనామా ఎపిసోడ్ కేవలం ఒక పదవికి సంబంధించిన విషయం కాదు. ఇది తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసే ఒక భారీ ఆపరేషన్ కు నాందిగా కనిపిస్తోంది. రానున్న రోజుల్లో జాగృతి యాక్టివిటీ పెరగడం, బీఆర్ఎస్ పై కవిత విమర్శల దాడి తీవ్రతరం కావడం ఖాయంగా కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి ఈ రాజకీయ చదరంగంలో కవిత వేసే ఎత్తులు, దానికి కాంగ్రెస్ అందించే సహకారం.. బీఆర్ఎస్ ఉనికికే ప్రమాదంగా మారే అవకాశాలను కొట్టిపారేయలేం

# స్పైలుగా చిన్నారులు.. మారని పాకిస్తాన్ వైఖరి

న్యూఢిల్లీ: పాకిస్తాన్‌కు ఎన్నిసార్లు బుద్ధి చెప్పినా తీరు మార్చుకోవడం లేదు. ఉగ్రవాద సంస్థలతోపాటు ఐఎస్ఐతో కుట్రలు చేస్తూనే ఉంది. తాజాగా ఐఎస్ఐ కుట్రను మన భద్రతా బలగాలు గుర్తించాయి. అయితే ఇందులో అభం శుభం తెలియని 15 ఏళ్ల పిల్లలు ఉండడం ఆందోళన కలిగిస్తోంది. పఠాన్‌కోట్‌లో 15 ఏళ్ల బాలుడిని పోలీసులు అరెస్టు చేశారు. సాధారణ జీవితం గడుపుతున్న అతను రక్షణ స్థావరాలు, భద్రతా సిబ్బంది ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పంచాడు. ఈ ఘటన ఐఎస్ఐ ఆన్‌లైన్ గ్రూమింగ్ వ్యూహాన్ని బయటపెట్టింది.జమ్మూ సాంబార్ ప్రాంతం నుంచి పఠాన్‌కోట్‌లోని బంధువుల ఇంటికి వచ్చిన ఈ అబ్బాయి వివిధ చోట్ల తిరిగి ఫొటోలు, వీడియోలు సేకరించాడు. రక్షణ శాఖ ఆఫీసులు, నివాసాలు, వాహనాలు లక్ష్యాలు. పోలీసు విచారణలో సోషల్ మీడియా గ్రూపుల్లో అజ్ఞాతుల సూచనలపై ఇలా చేశాడు. ఫొటోలు, వీడియోలను ఓ గ్రూపులో పోస్టు చేశాడు. బాలుడి తండ్రి చనిపోయి పేదరికంలో ఉన్నాడు. ఐఎస్ఐ ఏజెంట్లు డబ్బు పంపుతూ సమాచారం సేకరించారు.ఆన్‌లైన్ గ్రూమర్లు పిల్లలను ఆకర్షించి నేరాలకు ప్రేరేపిస్తారు. ఇలాంటి బాలురు ఐఎస్ఐకి మిలిటరీ కదలికలు, ఆయుధాల వివరాలు సరఫరా చేస్తున్నారు. పఠాన్‌కోట్ ఎయిర్ బేస్, సరిహద్దు రక్షణ వ్యవస్థలు కీలకం. 2016 జైష్ దాడి ఇక్కడే జరిగింది.అంబాలాలో ప్రైవేటు ఉద్యోగిని అరెస్టు చేశారు. మిలిటరీ పాస్‌తో లోపలికి వెళ్లి సరుకులు అందించే సందర్భంలో ఐఎస్ఐ హనీట్రాప్, బ్లాక్‌మెయిల్‌తో సమాచారం సేకరించింది. 15?16 ఏళ్ల పిల్లలను కూడా ఉపయోగిస్తున్నారు.ఈ ఘటనలు భద్రతా ఏజెన్సీలను హెచ్చరికలో ఉంచాయి. పిల్లల ద్వారా సమాచారం సేకరణ కొత్త ఆందోళన. రక్షణ స్థాపనల చుట్టూ పరిశీలనలు పెరిగాయి. పోలీసులు మైనర్‌పై చర్యలు తీసుకుంటూ గ్రూమర్లను గుర్తించాలని ప్రయత్నిస్తున్నారు. పిల్లలను లక్ష్యంగా చేసుకున్న ఈ వ్యూహం జాతీయ భద్రతకు సవాలు. తల్లిదండ్రులు, సమాజం ఆన్‌లైన్ కార్యకలాపాలపై అవగాహన పెంచుకోవాలి. భద్రతా దళాలు సోషల్ మీడియా మానిటరింగ్‌ను బలోపేతం చేయాలి.

# వ్యాయామానికి బానిస.. ఆగిన రుతుస్రావం!



బీజింగ్: వ్యాయామానికి బానిసైన 23 ఏండ్ల ఓ యువతికి రుతుస్రావం ఆగిపోయింది. తూర్పు చైనాకు చెందిన ఆ యువతిలోని హార్మోన్ల స్థాయిలు.. వయసు పైబడిన (50 ఏండ్లు) మహిళల మాదిరిగా ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈ వార్తా కథనం సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. జెజియాంగ్ ప్రావిన్స్‌కు చెందిన ఆ యువతి వైద్య పరీక్షల్లో హార్మోన్ల స్థాయిలు వైద్యుల్ని ఆశ్చర్యానికి గురిచేశాయి. వ్యాయామాన్ని వెంటనే నిలిపివేయాలని, సంప్రదాయ చైనా మందులను వాడాలని వైద్యులు ఆమెకు సూచించారు. 'శరీరంలోని శక్తి సంక్షోభంలో పడితే,
పునరుత్పత్తి విధులను శరీరం తాత్కాలికంగా వాయిదా వేస్తుంది' అని జెజియాంగ్ దవాఖాన గైనకాలజిస్ట్ ఫాన్ ఇబింగ్ అన్నారు. విపరీతంగా తినటం వల్ల బరువు పెరగటంతో, బరువు తగ్గించుకోవాలని ఆయువతి వ్యాయామం మొదలుపెట్టింది. వారానికి ఆరుసార్లు, ఒక్కోసారి సుమారు 70 నిమిషాలపాటు కఠినమైన వ్యాయామం చేయటం ఆమెకు అలవాటుగా మారింది.

# ఆ ఐదుగురు ఎవరు..?

హైదరాబాద్: తెలంగాణ క్యాబినెట్లో..ఇప్పుడు ఒకటే చర్చ. అమాత్యులపై ఆరోపణలు..వివాదాలతో..ఎవరి సీటుకు ఎసరు వస్తుందనేది హాట్ టాపిక్ అవుతోంది. ఇప్పటిదాకా ఖాళీగా ఉన్న రెండు బెర్తులపైనే ఆశలు పెట్టుకున్న ఎమ్మెల్యేలకు..ఇప్పుడు ఖాళీ కాబోయే బెర్తులూ కూడా ఊరిస్తున్నాయట. దక్షిణ తెలంగాణకు చెందిన సీనియర్ మంత్రి ఓ మహిళా అధికారితో నడిపిన..నడుపుతున్న వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఎక్కడ చూసినా ఆ మంత్రెవరు..? ఆ అధికారెవరన్న చర్చే. ఆయన తెరచాటు వ్యవహారాలు..సర్కార్‌కు బ్యాడ్ నేమ్ తెచ్చిపెడుతున్నాయట.

సదరు మంత్రి కారణంగా ఇద్దరు మహిళా అధికారుల బదిలీలు కూడా జరిగాయటపార్టీలో అందరికన్నా తానే సీనియర్ అని చెప్పుకునే ఆ సదరు అమాత్యుల వారికి సంబంధించిన పూర్తి డేటా..ఇంటలిజెన్స్ రిపోర్టు ఢిల్లీకి కూడా చేరిపోయిందట. దీంతో గత అసెంబ్లీ సమావేశాల్లో ఒంటికాలిపై లేచిన ఆ అమాత్యుడు..ఈ సెషన్‌లో పూర్తిగా సైలెంట్ అయిపోయారట.

ఈ నేపథ్యంలోనే ఆయన కుర్చీకి ఎసరు తప్పదనే ప్రచారం జరుగుతోంది.ఇక దక్షిణ తెలంగాణకే చెందిన మరో సీనియర్ మంత్రిది ఇదే పరిస్థితి అంటున్నారు. ఎన్నికల ముందే హస్తం గూటికి చేరి..ఇప్పుడు అమాత్యులుగా ఉన్న ఆ మంత్రిగారికి కూడా ఉద్వాసన తప్పదంటున్నారు. ఆర్టీఐ ద్వారా తన శాఖలోని అధికారుల దందాలను ఆ మంత్రే బయట పెట్టడమే కారణమనే టాక్ నడుస్తోంది. వీరిద్దరూ తెలంగాణ ఉద్యమానికి తామే బ్రాండ్ అంబాసిడర్లం అని కూడా చెప్పుకునే నేతలే కావడం మరో విశేషం.ఇక మరో ఉత్తర తెలంగాణ మంత్రిది ఇంకో కథ. హైదరాబాద్‌లో అంతా తానై చక్రం తిప్పుతున్న సదరు మంత్రి చేష్టలు..సర్కార్‌కు హెడెక్‌గా మారాయట. మహిళా అధికారులు, నేతలతో జోక్‌లు..వింత పలుకులతో ఆయన తీరు చర్చనీయాంశంగా మారిందంటున్నారు.

సదరు మంత్రి తీరుపై ఇప్పటికే కొందరు అధికారులు..సీఎంవో దృష్టికి తీసుకెళ్లారట. ఇది చాలదన్నట్లు..ఇటీవల ఒకరిద్దరు మహిళా జర్నలిస్టులతో కూడా ఆయన సన్నిహితంగా ఉంటూ..వాట్సప్ కాల్స్..ఇన్‌స్టాలో మెస్సేజ్‌లు పెడుతూ టీనేజర్‌గా మారిపోయారన్న గుసగుసలు విన్పిస్తున్నాయి. ఈ వ్యవహారంతో సదరు అమాత్యుల వారికి ఉద్వాసన తప్పదన్న గుసగుసలు సెక్రటేరియట్లో రచ్చ రంబోలా చేస్తున్నాయి. ఇంకో సీనియర్ మంత్రిపై కూడా?చిలిపి చేష్టలు, కరప్షన్ అలిగేషన్స్‌తో గందరగోళం నెలకొందట. సమైఖ్య రాష్ట్రంలోనే.. సీనియర్ మోస్ట్ నేతగా ఉన్న ఆయనకు ఓ టైప్ ఆఫ్ డ్యాషింగ్ లీడర్‌గా పేరుంది. ఈ సదరు మంత్రితో సూటిగా మాట్లాడాలంటే.. అధికారులే కాదు..తోటి లీడర్స్ కూడా జంకుతుంటారు. తన అనుకున్న వారిపై ట్రాన్స్‌ఫర్స్ గాలి సోకకుండా.. ప్రొటెక్టర్‌గా ఉంటుంటడం వెనుక ఏవో మతలబులున్నాయనే టాక్ నడుస్తోంది. అవినీతి ఆరోపణలు పెరిగిపోవడంతో ఆయనపై కూడా రిపోర్టులు రెడీ అయ్యాయని తెలుస్తోంది.ఉత్తర తెంగాణకు చెందిన మరో సీనియర్ మహిళా మంత్రి పదవి కూడా..క్యాబినెట్ విస్తరణలో గల్లంతు అవడం పక్కా అంటున్నారు. సర్కార్ ఏర్పడిన కొత్తలో ఈ సీనియర్ మంత్రి నోటి మాటతో రేవంత్ సర్కార్‌కు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడగా..తన ఇంటి మనిషి అవినీతి వ్యవహారాన్ని వెనుకేసుకుని రావడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది.

అది ఇప్పటికీ విపక్షాలకు అస్త్రంగా ఉంటూనే వస్తోంది. ఈ అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని ఆ మహిళా మంత్రిని క్యాబినెట్ నుంచి తప్పిస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీంతో సదరు మహిళా మంత్రికి విస్తరణ మాట వింటే చాలు కంటి మీద కునుకు రావడం లేదట.ఐదుగురు మంత్రులకు ఉద్వాసన పలికితే..అప్పుడు కేబినెట్ లో ఖాళీ బెర్తుల సంఖ్య ఆరుకు చేరనుంది.

అటు అజారుద్దీన్ స్థానం కూడా ఊగిసలాటలోనే ఉండటంతో కేబినెట్ లో బెర్తుల కోసం దాదాపు డజన్ మంది కాపు కాసుకుని కూర్చున్నారట. ఇప్పటికే ఈ లిస్ట్‌లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ విజయశాంతి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ,
ఆది శ్రీనివాస్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వీరితో పాటు తొలిసారి ఎన్నికై అసెంబ్లీ లోపలా, బయట.. ఫైర్ బ్రాండ్ లీడర్లుగా ఎస్టాబ్లిష్ అవుతున్న మరికొందరు యువ ఎమ్మెల్యేలకు కూడా అదృష్టం కలిసి రావచ్చని టాక్ నడుస్తోంది.

ప్రజాదర్బార్ శుక్రవారం, ఫిబ్రవరి,20, 2026 FRIDAY, FEBRUARY,20, 2026

# అది నాకు హెచ్చరిక లాంటిదే..



టాలీవుడ్ 'మాస్ కా దాస్' విశ్వక్ సేన్ వైవిధ్యమైన కథలను ఎంచుకోవడంలో ఎప్పుడూ ముందుంటాడు. ప్రయోగాలు చేయడానికి ఏమాత్రం వెనుకాడని ఈ యంగ్ హీరో, గత ఏడాది 'లైలా' చిత్రంతో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాడు. ఈ సినిమాలో విశ్వక్ సేన్ అమ్మాయి పాత్రలో నటించి మెప్పించాడు. అయితే, రామ్ నారాయణ్ దర్శకత్వంలో వచ్చిన ఈ యాక్షన్ కామెడీ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. గతేడాది వాలెంటైన్స్ డే కానుకగా విడుదలైన ఈ మూవీ డిజాస్టర్‌గా మిగిలిపోయింది. తాజాగా తన కొత్త సినిమా 'ఫంకీ' ప్రమోషన్స్‌లో భాగంగా విశ్వక్ సేన్ ఒక షాకింగ్ విషయాన్ని వెల్లడించాడు. 'లైలా' సినిమా చూసిన తర్వాత టాలీవుడ్ అగ్ర హీరోలు ఎన్టీఆర్, బాలకృష్ణగారు తనకు ఫోన్ చేసి గట్టిగా వార్నింగ్ ఇచ్చారని విశ్వక్ తెలిపాడు. "లైలా మూవీ చూశాక ఇద్దరూ నన్ను పిలిచారు. ఎప్పటికీ మళ్ళీ అలాంటి ప్రయోగాలు, అలాంటి చిత్రాలు చేయకు అని గట్టిగా చెప్పారు. ఒక రకంగా అది నాకు హెచ్చరిక లాంటిదే" అని విశ్వక్ చెప్పుకొచ్చాడు. మాస్ ఇమేజ్ ఉన్న హీరో ఇలాంటి పాత్రలు చేయడం వల్ల కెరీర్‌పై ప్రభావం పడుతుందన్న ఉద్దేశంతోనే వారు అలా చెప్పి ఉంటారని ఇండస్ట్రీలో చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

## 'ధురంధర్' బ్యూటీ షాకింగ్ రియాక్షన్…!



బాలీవుడ్ యంగ్ బ్యూటీ ఆయేషా ఖాన్ 'ధురంధర్'లో 'షరారత్' సాంగ్‌తో ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈఅమ్మడు ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉంది. వరుస అవకాశాలు అందుకుంటోంది.

తాజాగా, ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ బ్యూటీ, తనను స్టార్ డాన్సర్లు నోరా ఫతేహి, తమన్నా భాటియాతో పోల్చడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియాలో తనను వారిద్దరితో పోలుస్తూ వస్తున్న రీల్స్‌ను తాను చూశానని, అయితే వారితో తనను పోల్చుకోవడం అస్సలు నచ్చదని క్లారిటీ ఇచ్చింది. "నోరా, తమన్నా అద్భుతమైన మహిళలు. నోరా స్టేజ్ పెర్ఫార్మెన్స్, ఎనర్జీ చూస్తుంటే నాకు ఆశ్చర్యం వేస్తుంది..

తను చేసేది నేను ఎప్పటికీ చేయలేను" అంటూ నోరాపై తనకున్న గౌరవాన్ని చాటుకుంది. ఇక తమన్నా గురించి మాట్లాడుతూ.. "తమన్నా ఎప్పటి నుంచో ఇండస్ట్రీలో ఉంది. ఎన్నో గొప్ప పనులు చేస్తోంది. 'ఆజ్ కీ రాత్' సాంగ్‌లో ఆమెను చూసి నేను ఫిదా అయిపోయాను. నేను ఇండస్ట్రీకి కొత్త, ఇంకా నేర్చుకోవాల్సింది చాలా ఉంది" అని ఆయేషా చెప్పుకొచ్చింది.

ఎవరైనా తనను వారితో పోల్చితే తనకు సంతోషం కలగదని, వారి జర్నీ వేరని స్పష్టం చేసింది. అదే విధంగా తన కో-స్టార్ క్రిస్టల్ డిసౌజాతో మనస్పర్థలు ఉన్నాయనే వార్తలను కూడా ఆమె కొట్టిపారేసింది. తామిద్దరం అప్పుడప్పుడు కలుస్తూనే ఉంటామని, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఈ సందర్భంగా ఆయేషా ఖాన్ క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి.

## మా సినిమాను ఆదరిస్తోన్న ప్రేక్షకులకు ధన్యవాదాలు




భూమిక ప్రధాన పాత్రలో నటించిన 'యుఫోరియా' చిత్రం తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంటుంది. దీంతో ప్రస్తుతం సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నారు మూవీ టీమ్. ఈ సందర్భంగా 'యుఫోరియా' మూవీ డైరెక్టర్ గుణ శేఖర్ మాట్లాడుతూ.. 'యుఫోరియా' సినిమాకు మార్నింగ్ షో నుంచే మంచి ప్రశంసలు వస్తున్నాయి. ఈ టైటిల్ చూసి యూత్ వస్తారని అనుకున్నాను. అయితే ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా వస్తున్నారు. భూమిక, సారా అర్జున్ అందుకు కారణం కావచ్చు. చాలా మంచి రెస్పాన్స్ వస్తుంది. సినిమా నుంచి ఏదైతే ఆశించావో అది వస్తుంది. రెగ్యులర్ కమర్షియల్ పంథాలో కాకుండా, ఎలాంటి ఫార్ములా ఫాలో కాకుండా హార్డ్ హిట్టింగ్ చెప్పాలని అనుకునే ప్రయత్నించాం. దానికి మంచి స్పందన వస్తుంది. మిత్రులందరు అభినందిస్తున్నారు. రెగ్యులర్ ఫార్మేట్‌ను వదిలేసి కొత్త నటీనటులతో ఇంత పెద్ద స్కేల్‌లో సినిమా చేయటం సాహసమని అందరూ భావిస్తున్నారు.

మా సినిమాను ప్రేక్షకులతో పాటు రివ్యూవర్స్ కూడా చక్కగా అర్థం చేసుకుని విశ్లేషించారు. ఈ సినిమాను థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయాల్సింది. మౌత్ టాక్‌ను మేం నమ్ముతాం. దాన్ని మరింత పాజిటివ్‌గా అందరికీ స్ప్రెడ్ చేయాలి. ఇంటిల్లిపాది అందరూ చూడటం కోసం మేం అందం చేసిన సినిమా.. ఇంతటి సక్సెస్ ఇస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు' అన్నారు.

## 'టాక్సిక్' తెలుగు రాష్ట్రాల డీల్ క్లోజ్..



రాకింగ్ స్టార్ యశ్ ప్రెస్టీజియస్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. హై ఎక్స్‌పెక్టేషన్స్‌తో తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 19న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ కానుంది. ఇదిలా ఉంటే.. రిలీజ్‌కు ముందే 'టాక్సిక్' సరికొత్త రికార్డ్స్‌ను క్రియేట్ చేస్తోంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ఈ సినిమా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన హక్కులను రూ.120 కోట్లకు సొంతం చేసుకున్నారు. దీంతో ఇది నాన్ తెలుగు సినిమాకు కోసం జరిగిన ఆల్‌టైమ్ బిగ్గెస్ట్ డీల్‌గా మారింది. ఈ ఏడాది విడుదల కానున్న మోస్ట్ అవెయిటెడ్ మూవీగా టాక్సిక్ కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో టాక్సిక్ నిర్మాతలకు శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్‌కు మధ్య ఈ హిస్టారికల్ డీల్‌తో సినిమాపై బజ్ మరింతగా పెరిగింది. ఏపీ, తెలంగాణ హక్కుల కోసం మూడు అగ్ర సంస్థలు పోటీ పడగా చివరకు దిల్ రాజు నేతృత్వంలోని శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్‌కు ఈ డీల్ దక్కింది. ఈ సందర్భంగా శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ దిల్ రాజు మాట్లాడుతూ.. "ఇండియన్ సినీ ఇండస్ట్రీలోని పెద్ద స్టార్స్‌లో యశ్ ఒకరు. కెజియఫ్ 2 తర్వాత ఆయన మార్కెట్ మరింతగా పెరిగింది. ఆయన నెక్ట్స్ సినిమా టాక్సిక్ కోసం ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. నాలుగేళ్ల తర్వాత వస్తోన్న ఈ సినిమాపై ఉన్న అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇలాంటి ప్రెస్టీజియస్ మూవీని మా ఎస్‌వీసీ బ్యానర్‌పై తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు రానుండటం చాలా ఆనందంగా ఉంది. యశ్‌తో ఇలాగే మరిన్ని సినిమాలు చేయాలని ఆశిస్తున్నాం" అన్నారు.

## క్రూరమైన పాత్రలో రిషబ్ సాహ్నీ...

విరాట్ కర్ణ హీరోగా అభిషేక్ నామా దర్శకత్వంలో రాబోతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'నాగబంధం'. ఈ వేసవిలో విడుదలకు సిద్ధమవుతోన్న ఈ చిత్రం నుంచి తాజాగా టీజర్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. మహా శివరాత్రి స్పెషల్‌గా ఈ నెల15న టీజర్ విడుదల కానున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఈ ఇతిహాస కథనంలోని మరో కీలక పాత్ర ఫస్ట్ లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. బాలీవుడ్ 'ఫైటర్'లో తన అద్భుతమైన ప్రజెన్స్‌తో ఆకట్టుకున్న రిషబ్ సాహ్నీ నాగబంధంలో ఆఫ్ఘన్ సుల్తాన్ అబ్దాలి పాత్రను పోషిస్తున్నట్లు అఫీషియల్‌గా ప్రకటించారు. 1750లో బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో భారత్‌లో అబ్దాలీ చేసిన దండయాత్రలు, దేవాలయాల దోపిడీ,

అపార సంపద కోసం అతడు చేసిన క్రూర ప్రయత్నాలను చూపించబోతున్నారు. ఇక రిలీజ్ చేసిన ఈ హై-వోల్టేజ్ పోస్టర్‌లో



చుట్టూ మెరుస్తున్న కళ్లతో ఉన్న తోడేళ్ల గుంపు అతని చుట్టూ చేరడం పాత్రలోని క్రూరత్వాన్ని మరింత పెంచుతుండగా.. సినిమాపై మరింత క్యూరియాసిటీ పెంచుతోంది. దీంతో పాటు ఈ ఇతిహాస కథనంలోని మరో కీలక పాత్ర ఫస్ట్ లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.

## ఇది చాలా సీరియస్ మేటర్ అంటున్న తరుణ్ భాస్కర్



డిఫరెంట్ కథలు ఎంచుకుంటూ అలరిస్తున్న తరుణ్ భాస్కర్, డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి మరో యూనిక్ మూవీతో రాబోతున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను రివీల్ చేస్తూ టీజర్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీకి 'గాయపడ్డ సింహం' అనే టైటిల్ ఫిక్స్ చెయ్యగా.. రిలీజ్ చేసిన పోస్టర్ సినిమా మూడ్, నేపథ్యాన్ని ప్రజెంట్ చేస్తోంది.

అమెరికన్ శైలిలో ఉన్న ఎరుపు-తెలుపు రంగుల బొమ్మలతో నిండిన ఈ డిజైన్‌లో, అమెరికా జెండాను గుర్తుచేసే నక్షత్రాలు, నిలువు గీతల నేపథ్యంలో దూసుకుపోతున్న విమానం కనిపిస్తుంది. పాస్‌పోర్ట్ స్టాంప్ ఒక సాహసోపేతమైన, సెటైరికల్ కథనాన్ని సూచిస్తుంది. అంతే కాకుండా.. పొలిటికల్ సెటైర్, క్రైమ్, హాస్యం కలగలిసిన ఎంటర్‌టైనర్‌ని సూచిస్తున్న ఈ పోస్టర్‌లో 'నవ్వకండి! ఇది చాలా సీరియస్ మేటర్!' అనే ట్యాగ్‌లైన్ మరింత హిలేరియస్‌గా ఉంది. అలాగే టీజర్ విడుదల కానుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. కాగా.. ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి కథానాయికలుగా నటిస్తుండగా.. విష్ణు ఓయి, హర్షవర్ధన్ ,శుభలేఖ సుధాకర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. దాదాపు ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ కాగా.. కేవలం ఒక పాట చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉంది.

## గ్లోబల్ బ్యూటీకి మరో బంపర్ ఆఫర్..



గ్లోబల్‌స్టార్ ప్రియాంక చోప్రా ఇండియన్ సినిమా బాక్సాఫీస్‌పై దండయాత్రకు సిద్ధమైంది. అటు టాలీవుడ్, ఇటు బాలీవుడ్ నుంచి భారీ ప్రాజెక్టులతో ఆమె వార్తల్లో నిలిచింది. దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'తో ఆమె టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వనుంది. ఈ సినిమాలో మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనుండగా, ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. ఇదిలా ఉంటే.. తాజాగా, ప్రియాంక చోప్రాకు సంబంధించిన మరో హాట్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ సూపర్ హీరో ఫ్రాంచైజీ 'క్రిష్-4'లో ఆమె లీడ్ రోల్‌లో కనిపించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. హృతిక్ రోషన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో మళ్లీ ప్రియాంకనే హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు సమాచారం. హృతిక్-ప్రియాంక జోడీగా గతంలో వచ్చిన 'క్రిష్' సిరీస్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న నేపథ్యంలో, అదే మ్యాజిక్‌ను మరోసారి రిపీట్ చేయాలనే ఆలోచనతో మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాతో చాలా ఏళ్ల విరామం తర్వాత ప్రియాంక చోప్రా బాలీవుడ్‌లో గ్రాండ్ కంబ్యాక్ ఇవ్వనుంది.

## యాక్టింగ్ చేసే చాన్స్ వస్తే ఆ రోల్ చేస్తా!



టాలీవుడ్‌లో ప్రస్తుతం హిట్ డైరెక్టర్ అంటే టక్కున గుర్తొచ్చే పేరు అనిల్ రావిపూడి. ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతున్న ఈ డైరెక్టర్ పేరు తెలుగు ఇండస్ట్రీలో మార్మోగిపోతోంది. వరుస విజయాలతో టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. రీసెంట్‌గా ఆయన తెరకెక్కించిన 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 1న విడుదలై బాక్సాఫీస్ వద్ద అద్భుత విజయాన్ని సాధించింది. ఇప్పటి వరకు రూ.375 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి నాలుగు వందల కోట్లకు చేరువలో ఉంది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన ఈ మూవీలో నయనతార హీరోయిన్‌గా కనిపించింది. ఇక టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్ గెస్ట్ రోల్‌లో కనిపించి అలరించారు. ఇక ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించారు. ప్రస్తుతం ఆయన విక్టరీ వెంకటేష్‌తో సినిమా చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించిన విషయం తెల్సిందే. ప్రస్తుతం స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్న అనిల్.. ఈ సినిమాలో మలయాళ హీరో ఫహాద్ ఫాజిల్ నటిస్తోన్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. తాజాగా దానికి అతను స్పందిస్తూ.. 'విలన్‌గా చేస్తా.. విలన్స్‌లో నా ఫేవరేట్ విలన్ రఘువరన్.. నా సినిమాల్లోని పంచ్ డైలాగ్స్‌లో నేను ఎక్కువగా వాడేది నాకు ఊతపదంలా అలవాటైన పంచ్ డైలాగ్ అంతేగా అంతేగా.. దీన్నే ఎక్కువగా వాడుతాను' అని చెప్పుకొచ్చాడు.

Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Narendra Printers, 64-156, U/S Old Bus Stand Kurnool, Published from : H.No. 2nd Floor, Reddy Building, Bhagyanagar, Kurnool, A.P.
APTEL/2108/28008., Editor : GONGULURI VENUGOPAL SHARMA, Cell : 9440391525, E-mail : Prajadarbar94@gmail.com